Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 39 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 01 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....


మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

## ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సిఎం

## అధికారులతో సమీక్షించన చంద్రబాబు

అమరావతి: రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ఎ÷-లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ఎ÷-లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఔషధ మొక్కలను నాటడంతో పాటు- అమరావతిలో బయోడైవర్సిటీ- ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి




స్పీకర్ ఓంబిర్లతో మర్యాదపూర్వక భేటీ

సమస్యలపై మనోహర్ లాల్ ఖట్టర్‌కు వినతులు

న్యూఢిల్లీ: పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్‌ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ



2లో..

15 నెలల పాటు విచారించిన కమిషన్

కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరులు విచారణ

115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్



2లో..

## మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న



2లో..

## రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది

ప్రభుత్వం మారుతోందంటూ సింగపూర్÷-కు మెయిల్

మెయిల్ చేసిన మురళీకృష్ణకు వైకాపాతో సంబంధాలు

రాజధాని అమరావతి అభివృద్ధికి సింగపూర్ అంగీకారం

రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు

మీడియాతో మంత్రి నారా లోకేశ్

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము.



తీర్పును స్వాగతించిన కెటిఆర్ 3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య

పార్టీ ఫిరాయింపులపై సుప్రీం తీర్పు.. మంచి పరిణామం: రామచందర్‌రావు

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీం తీర్పును గౌరవిస్తాం: ఆది శ్రీనివాస్

3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే

ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు



2లో..



2లో..

## రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు

పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరం

పరామర్శించ డానికి వస్తే తప్పేంటి

ప్రతిపక్ష నేతను చూస్తే బాబుకు భయమెందుకు

ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారు

జైలులో మాజీమంత్రి కాకాణికి పరామర్శ

మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నివాసంలో భేటీ

మీడియాతో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు

మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ- కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు.

## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ



2లో..

## మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

**సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న**

హైదరాబాద్: తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.

ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ

హైదరాబాద్: సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు.ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

హైదరాబాద్: కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల
బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## టోల్ భారం నుంచి ఉపశమనం.. యూపీఐ రూల్స్.. ఆగస్టులో వచ్చే మార్పులివే!

ఇంటర్నెట్ డెస్క్: ప్రతి నెల మాదిరిగానే ఆగస్టులోనూ ఆర్థిక అంశాల పరంగా కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఫాస్టాగ్ వార్షిక పాస్ రూపంలో ఈ నెల నుంచే యూజర్లకు టోల్ ఛార్జీల భారం తప్పనుంది. వీటితో పాటు యూపీఐ, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు రూల్స్, ఆర్‌బీఐ మానిటరీ పాలసీ భేటీ వంటి మరికొన్ని అంశాలు కూడా ఉన్నాయి. బ్యాంకులకు కూడా 10 రోజులు సెలవులు రానున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం..

ఫాస్టాగ్ పాస్ఆగస్టు 15 నుంచి ప్రైవేటు వాహనదారులకు ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్రం గతంలో ప్రకటించింది. రూ.3 వేలు చెల్లిస్తే ఏడాదిలో 200 ట్రిప్పులు వరకు ఇది చెల్లుబాటు అవుతుంది. అంటే ఒక్కో టోల్ బూత్ వద్ద సగటున చెల్లించేది రూ.15 మాత్రమే.

యూపీఐ రూల్స్ఆగస్టు 1 నుంచి యూపీఐ బ్యాలెన్స్ తనిఖీ రోజులో గరిష్ఠంగా 50 సార్లు మాత్రమే అనుమతిస్తారు. అయితే ఒక్కో యాప్‌లో 50 సార్లు చొప్పున వాడుకునే వెసులుబాటు ఉంది. అలాగే ఆటో పే లావాదేవీలు పీక్ అవర్స్‌లో (10%ఖఎ- 1జూఎబీ 5జూఎ- 9.30 జూఎ% మధ్య) నిర్వహించడానికి వీల్లేదు. ట్రాన్సాక్షన్ స్టేటస్ చెక్ రోజులో మూడుసార్లకు మాత్రమే పరిమితం. పైగా ఒక్కో స్టేటస్ చెక్‌కు 90 సెకన్ల వ్యవధి ఉండాలి. ఇవేవీ పెద్దగా యూజర్‌పై ప్రభావం చూపించేవి కావు.

ఎస్‌బీఐ కార్డ్ రూల్స్కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులపై ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ప్రయోజనాన్ని ఆగస్టు 11 నుంచి తొలగించనున్నట్లు ఎస్‌బీఐ కార్డు ప్రకటించింది. ఎలైట్, ప్రీమియం, ప్లాటినమ్ వంటి క్రెడిట్ కార్డులు వాడుతున్న వారిపై ఈ ప్రభావం పడుతుంది. మరిన్ని వివరాలకు బ్యాంకు వెబ్‌సైట్ సందర్శించండి.

మళ్లీ ఊరట?ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ ఆగస్టు 4-6 తేదీల్లో భేటీ కానుంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 100 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటులో కోత విధించిన రిజర్వ్ బ్యాంక్.. మరోసారి రేట్లు తగ్గిస్తే రుణాలు తీసుకున్న వారికి భారీ ఊరట అనే చెప్పాలి.

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం



**న్యూఢిల్లీ:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు.

కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ పక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.



### పార్టీ ఫిరాయింపులపై సుప్రీం తీర్పు.. మంచి పరిణామం: రామచందర్‌రావు



హైదరాబాద్: పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందిం చారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు.

కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటుందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

### తీర్పును స్వాగతించిన కెటిఆర్

**3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య**



హైదరాబాద్: 'సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి దన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

### ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీం తీర్పును గౌరవిస్తాం: ఆది శ్రీనివాస్



తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. న్యాయస్థానాలు అంటే తమకు గౌరవం ఉందని సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. "రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న BRS ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అనేక మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలను పార్టీలో చేర్చుకుంది. ఆ పార్టీ విధానాలు నచ్చక బయటకు వచ్చిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ వేసి ప్రభుత్వం కూలిపోతుందని పగటి కలలు కన్నారు. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయాధికారం స్పీకర్‌కే ఉంటుందని తెలిసినా BRS నాయకులు నానా యాగి చేశారు" అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు



నెల్లూరు:రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తన పార్టీ వాళ్లను పరామర్శించ డానికి వస్తే తప్పేంటని.. పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నెల్లూరులో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ- కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీ-డీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీ-డీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీ-డీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటు-న్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది.

## రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ఎ÷-లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు-కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు- కానుందన్నారు. ఆంధప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్
ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు. భద్రతగా పోలీసులను పెడితే.. పోలీసులను మోహరించారని అంటారని..

పోని పోలీసులను పెట్టకుంటే భద్రత ఇవ్వలేదని పేర్కొంటారన్నారు. సొంత తల్లి, చెల్లి మీద ఎవ్వరైనా కేసులు పెడతారా..? అంటూ వైఎస్ జగన్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా నిలదీశారు. ఆ కేసులో గెలిచానని సంబరాలు చేసుకుంటారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు పెట్టి సంబరాలు చేసుకునే ఏ-కై-క వ్యక్తి జగన్ మోహన్ రెడ్డే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి అసలు నాయకుడిగా పని కోస్తాడా..? అంటూ నారా లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ అవుతారా అంటూ విలేకరి అడిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ ఆసక్తికర కామెంట్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఆయన వ్యాఖ్యానించారు.

ఉత్తేజిత దినపత్రిక



# గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలని రిలే నిరాహార దీక్షలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



కోడుమూరు జులై 31 గురువారం మేజర్ పంచాయతీలో చేస్తున్నటువంటి కార్మికులందరికీ జీతాలు పెంచాలని రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ దీక్షలు సిఐటియు మండల కార్యదర్శి జిపి వీరన్న అధ్యక్షతన మొదటి రోజు స్థానిక పాత బస్టాండ్ నందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభోత్సవం సిఐటియు మండల కార్యదర్శి గపూర్మియా ప్రారంభించారు శిబిరంలో కూర్చున్నటువంటి కార్మికులందరికీ పూలదండలు వేసి దీక్షను నాలుగు రోజులపాటు దిగ్విజయంగా కొనసాగాలని దీక్షలు ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి పోరాటాలు చేసి 2000 జీతం నుండి పదివేల వరకు సాధిస్తున్నారు ప్రస్తుతం పెరిగిన నిత్యవసర ధరల వల్ల కుటుంబాలను పోషించలేక చాలీచాలని జీతాలతో ఎంతో ఇబ్బందులు పడుతున్నారు అలాంటిది పదివేలతో కుటుంబాలను పోషించడం చాలా కష్టంగా ఉంది జీతాలు పెంచమని అధికారుల చుట్టు ఎన్నిసార్లు తిరిగిన పదివేల వరకు జీవో ఉందని కాలయాపన చేస్తున్నారు పాలకవర్గాన్ని అడిగితే జిల్లా అధికారులపై చెప్తారు జిల్లా అధికారులను కలిస్తే పాలకవర్గంతో మాట్లాడుకోండి అంటున్నారు ఇలా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారు కోడుమూరు పట్టణం 50000 జనాభా ఉన్నది అంత పెద్ద గ్రామంలో పరిశుద్ధ కార్మికులు ఎంతో కష్టపడి గ్రామంలో డ్రైనేజీలు శుభ్రం చేసి మలమూత్రాలను ఎత్తేసి గ్రామాన్ని శుభ్రంగా చేస్తుంటే ఒక 5000 పెంచడానికి అధికారులకు రావడం లేదు సుప్రీంకోర్టు ఇచ్చిన జీవ ప్రకారం ప్రతి కార్మికునికి 26వేల రూపాయలు వేతనంవ్వాలి ఆ జీవో ప్రకారం మేము అడగడం లేదు కనీసం ఒక పూట వస్తుల్లునకుండా బతకడం కోసం 18 వేల రూపాయలు ఇవ్వాలని అడుగుతాన్నాము ఎవరు కూడా పట్టించుకోవడం లేదు ఈ మధ్యకాలంలో మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచారు మున్సిపల్ కార్మికులు గానీ గ్రామపంచాయతీలు కార్మికులు గాని అందరు కూడా గ్రామాలను శుభ్రం చేసేవాళ్ళు అలాంటిది పేర్లు వేరు ఉన్నాయి కానీ మనుషులు మాత్రం ఒకటే మరి ఈ కార్మికులు చేస్తున్నటువంటి పనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించాలి అధికారులను ఎంత వేడుకున్న కనికరం రావడం లేదు అందువల్ల రిలే నిరాహార దీక్షలకు పూనుకోవడం జరిగింది ఇప్పుడో 2019లో వచ్చిన జీవోను పట్టుకుని అప్పుడు ఒక్క రూపాయి కూడా పెంచకుండా కార్మికులకు అన్యాయం చేశారు ఇప్పుడు పెంచమంటే పాత జీవోను పట్టుకొని పాకులాడుతా ఉన్నారు గ్రామపంచాయతీ కార్మికులపై ఇంత కక్షకట్టడం అధికారులకు గానీ పాలకవర్గానికి గాని మంచిది కాదని అంటున్నాము ఇకనైనా ప్రభుత్వం స్పందించి

గ్రామపంచాయతీ కార్మికులకు 18 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ దీక్షలు ఈరోజు నుండి మూడో తేదీ వరకు నాలుగు రోజులపాటు జరుగుతాయి అంతలోనే పరిష్కారం కాకుంటే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని అవసరమైతే సమ్మెలోకి వెళ్ళడానికి కూడా వెనకాడమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ దీక్షలో పంచాయతీ కార్మికుల సంజప్ప మునిస్వామి రమేష్ నాగరాజు చంద్రమోహన్ అచ్చమ్మ లక్ష్మీదేవి బీ లక్ష్మీదేవి సరోజమ్మ నాగలక్ష్మి భువనేశ్వరి సువర్ణమ్మ ప్రమీల దీక్ష శిబిరంలో కూర్చున్నారు

# విద్యార్థుల సంఖ్యకు తగినట్టు అన్ని వసతులతో వసతి గృహానికి మరొక బిల్డింగ్ ఏర్పాటు చేయాలి. ఎస్ఎఫ్ఐ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జులై 31 గురువారం**



పరిమితమైన బీసీ మంత్రి సవిత వాగ్దానం..తక్షణమే ప్రభుత్వ వసతి గృహం ఏర్పాటు చేసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించకపోతే జిల్లావ్యాప్తంగా ఉద్యమం చేపడుతాము .ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప

ఫోటో.. మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్పఎమ్మిగనూరు... జూలై 31 విద్యార్థుల సంఖ్యను తగ్గట్టు అన్ని వసతులతో వసతి గృహానికి మరొక బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప డిమాండ్ చేశారు. గురువారం


పట్టణంలోని స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ అధ్యక్షత వహించారు జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ బీసీ ప్రీ మెట్రిక్ ప్రభుత్వ హాస్టల్లో 400 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. వారికి కేవలం 10 మాత్రమే స్నానపు గదులు ఉన్నాయి. కాల కృత్యాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపరించింది ఉదయం పాఠశాలలకు వెళ్లే సమయంలో సిద్ధం కావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాత్రి సమయంలో నిద్ర పోవడానికి అయితే మరీ ఘోరంగా వాళ్లకు ట్రంప్ పెట్టాలని ఒకదానిపై ఒకటి ఉంచి నిద్ర పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇన్ని ఇబ్బందులు పడుతున్న మరొక ప్రైవేట్ బిల్డింగ్ను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో జిల్లా పర్యటనకు వచ్చిన బిసి శాఖ మంత్రివర్యులు సవిత , స్థానిక ఎమ్మెల్యే తో కలిసి బీసీ హాస్టల్ సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కానీ వాటిని పరిష్కరించడంలో మాత్రం పూర్తిగా విఫలం చెందారని అన్నారు. చాలా సందర్భాలలో బీసీ వసతి గృహాల పర్యవేక్షణలో భాగంగా ఎమ్మిగనూరుకు వచ్చిన జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడి పత్రికా ప్రకటనలు ఇవ్వడం తప్ప విద్యార్థులకు ప్రభుత్వ బిల్డింగ్ నిర్మించడంలో లేదా మరొక ప్రైవేట్ బిల్డింగ్ ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించే దిశగా చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ పరిధిలో ఉన్నప్పుడే బీసీ వసతి గృహాలలో సరైన మౌలిక వసతులు కల్పించడం లేదని రాష్ట్ర న్యాయస్థానం చెబుతుంటే రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి మాత్రం పీ 4 విధానంతో బీసీ వసతి గృహాలను అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేపడుతామని చెబుతూ ప్రైవేటుపరం చేయడానికి పూనుకున్నట్టుగా కనిపిస్తుందని తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ప్రభుత్వ నిధులతోనే బిసి సంక్షేమ వసతి గృహాలను అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు నితీష్, అజయ్, హుస్సేన్ సూరి తదితరులు పాల్గొన్నారు

# అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ నిధులు ఈ కేవైసీ మరియు NPCI లింకు తప్పనిసరి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

పత్తికొండ జులై 31 గురువారం మండలంలో నీ అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి రైతులు అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ నిధులు పొందాలి అంటే కచ్చితంగా మీ యొక్క బ్యాంక్ అకౌంట్ కి ఆధార్ లింక్ తప్పనిసరి అలాగే చేసి బ్యాంకులో ఈ కేవైసీ తప్పనిసరి చేసి బ్యాంకులో %చీఫ్ఱశీఖశ్రీ్ణ్ఖఎవత్ జశీతీజూశీత్ఖ్ఱశీఅ శీట ఱఅఎఖు ×% లింకు చేసుకొని ఉండవలెను ఒకవేళ లింక్ చేయించుకోకపోతే ప్రభుత్వం విడుదల చేసే అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ సన్మాన్నిధి నిధులు అందుకోలేరు కావున ప్రతి ఒక్కరు తప్పనిసరి చేసుకోవలెను ఒకవేళ లేనియెడల గ్రామంలో లింకు కానటువంటి రైతుల యొక్క జాబితా ని ఉంచడం జరిగింది అలాగే %చీూజ×% లింకు కానటువంటి రైతులకు అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది ప్రతి రైతుకు ఫోను ద్వారా మరియు గ్రామంలో ఉన్నటువంటి రైతులు ఇంటికి వెళ్లి చెప్పడం జరిగింది సమాచారాన్ని అందజేసి %చీూజ×% లింకు కొరకు లింకు కానటువంటి రైతులందరికీ తెలియజేయడం జరిగింది అలాగే అందుబాటులో %చీూజ×% లింకు కానటువంటి రైతులను బ్యాంకులో ఈరోజు %చీూజ×% లింకు చేయించడం జరిగినది ఇంకా మండలంలో





జూటూరు 33
చిన్నవూల్తి 9
దూదికొండ 13
పత్తికొండ 47
చక్రాల 6
పుచ్చకాయల మాడ 13 హెూసూరు 35
పెద్దవూల్తి 8
పందికోన 59
దేవనబండ 5

మండలంలో 230 మంది రైతులు %చీూజ×% లింకు చేయించుకోవాలని వచ్చేనెల %ూబస్త్రబర్% 2 న పిఎం కిసాన్ నిధులు విడుదల అవుతున్నాయి దానితోపాటు అన్నదాత సుఖీభవ నిధులు కూడా విడుదల కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది కావున పైనున్న గ్రామాల వారిగా రైతులు ఎన్పీసీఐ లింకు తప్పనిసరి చేసుకోవాలని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఏ వెంకటరాముడు మండల వ్యవసాధికారి పత్తికొండ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనాథ్ రియాజ్ భాష పాల్గొన్నారు

# ఆగస్టు 12 బిజేపి కార్యక్రమాలను జయప్రదం చేయండి - బిజేపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ పిలుపు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 31**



తిరుపతి నగరంలో ఆగస్టు 12వ తేది బిజేపి రాష్ట్ర నూతన అధ్యక్షులు మాధవ్ మొదటిసారిగా పాల్గొంట్టున్న బిజేపి కార్యక్రమాలను జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కోరారు. తిరుపతి నగరంలోని రాఘవేంద్ర నగర్లో నూతనంగా పునః ప్రారంభించిన తిరుపతి జిల్లా బిజేపి కార్యాలయాన్ని గురువారం టిటిడి పాలకమండలి సభ్యులు, బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి, బిజేపి నాయకులు కోలా ఆనంద్ తదితరులతో కలిసి బిజేపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు12వ తేది తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో జరిగే బిజేపి "సారధ్యం" సమావేశానికి అందరూ పాల్గొనాలన్నారు. బిజేపి పార్టీ బలోపేతానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సమావేశంలో బిజేపి శ్రేణులను, నగరంలోని పెద్దలను కలుస్తారని, అదేవిధంగా ఆరోజు వాహనాల ర్యాలిగా కాకుండా పాదయాత్రగా విచ్చేసి కచ్చపి ఆడిటోరియంలో జరిగే సమావేశానికి బిజేపి శ్రేణులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆగస్టు 12 జరిగే కార్యక్రమాల పోస్టర్ ను బిజేపి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు మునిసుబ్రమణ్యం, పొనగంటి భాస్కర్, నవీన్ కుమార్ రెడ్డి, భాలాజి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# "మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు" "కూటమి హామీలపై ప్రజలు ప్రశ్నించాలి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**


ఎమ్మిగనూరు జులై 31 గురువారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి, వార్డు ఇంచార్జ్ రామాంజిని రెడ్డి, 18వ వార్డు ఇంచార్జ్ బోయి సోమేశ్.ఎమ్మిగనూరు, జూలై 31: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "బాబు ష్యూరిటీ %–% మోసం గ్యారెంటీ" కార్యక్రమం ఎమ్మిగనూరు పట్టణంలోని 17వ, 18వ వార్డుల్లో ఘనంగా నిర్వహించబడింది. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప గారి అధ్యక్షతన 17వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి, వార్డు ఇంచార్జ్ రామాంజిని రెడ్డి, 18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్ గార్ల ఆధ్వర్యంలో చేశారు.బిఅధికారానికి ఆశపడి చంద్రబాబు నాయుడు ప్రజలకు వందల హామీలు ఇచ్చి అవి అమలు చేయకుండా మోసం చేసిన పూర్వాపరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మోసం చేయడం చంద్రబాబుకు జన్మహక్కులా మారిందని, ఆయనను "మోసానికి బ్రాండ్ అంబాసిడర్" అనడంలో ఏ మాత్రమూ అతిశయోక్తి లేదని వి వు ర్శిం చా ర ు. బి నా య ు కు లు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను గుర్తు చేసి, వాటి అమలులో ఎదురైన మోసాన్ని ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి వద్ద క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి, కుటుంబాలకు తలపెట్టిన నష్టాన్ని వివరించారు. పింఛన్లు, రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందకపోవడమే కాకుండా, కొత్త పింఛన్లు ఇవ్వకపోవడాన్ని నేతలు తీవ్రంగా ఆక్షేపించారు.బిరెడ్‌బుక్ పేరిట వ్యతిరేకించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులు పెట్టడం మాత్రం గట్టిగానే కొనసాగుతుందన్నారు. ఏడాదిలోనే రూ.1.81 లక్షల కోట్ల అప్పు చేసిన చంద్రబాబు ఆ డబ్బును ఎక్కడ ఖర్చు పెట్టారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలులో జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న అభ్యుదయ మార్గాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. బిచివరగా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమిని నిలదీయాలని ప్రజలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.బిఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,జిల్లా అంగన్వాడి





విభాగ కార్యదర్శి సావిత్రమ్మ, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బోయ బజారి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు,కో ఆప్షన్ మెంబర్ అబ్రార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి,యు.యు నాగేష్,కరే రాము, పట్టణ కార్యదర్షి గుర్వ మాభాష,జెరుబండి రఘువీర, కార్యవర్గ సభ్యులు అల్తాఫ్,2వ వార్డు ఇంచార్జ్ చంద్ర,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్,25వ వార్డు ఇంచార్జ్ జి. శ్రీనివాస్ రెడ్డి,31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, 33వ వార్డు ఇంచార్జ్ వడ్డే వీరేష్,నాయకులు మోనే హర్ష,సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ భాష,నియోజకవర్గ అధ్యక్షులు షరీఫ్, జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్, సభ్యులు జశ్వంత్, 17,18 వార్డు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు పాత్ర చిరస్మరణీయం: డిసిఒ శ్రీదేవి



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జులై 31**

ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందని కర్నూలు జిల్లా గురుకులం కోఆర్డినేటర్ శ్రీదేవి అన్నారు. గురువారం సి.బెళగల్ మండలంలోని స్థానిక బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజేయుడు పదవి విరమణ కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విజేయుడు, ఉషారాణి దంపతులను డిసిఒ, అధ్యాపకులు, ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందజేశారు. గురుకులంలో విజేయుడు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం డి సి ఓ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ దిశా నిర్దేశం చేయడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకంగా ఉంటుందని తెలిపారు. పదవి విరమణ పొందినప్పటికీ వ్యక్తిగతంగా విజయుడు తన అనుభవాలను గురుకులాలకి అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**తరగతి గదులు పరిశీలన:**

సి.బెళగల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠశాల తరగతి గదులను డిసిఒ శ్రీదేవి పరిశీలించారు. అనంతరం ఆరవ తరగతి విద్యార్థులను పఠన నైపుణ్యాలను పరీక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు విద్యార్థులకు కలిగే అసౌకర్యాలను డిసిఒకు వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు గురుకుల పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని డిసిఓని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ చింతలయ్య, ఉపాధ్యాయులు రవికుమార్, శ్యామరాజ్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేరుకు ఎమ్మిగనూరు స్పెషల్ మున్సిపాలిటీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జులై 31 గురువారం**

ప్రజలు వార్డు సమస్యలపై ఇచ్చిన వినతి పత్రం అక్కడే వదిలేసి వెళ్లిన చైర్మన్..

పందికోన ఈరన్నతెలుగుదేశం పార్టీ నాయకులు 26వ. వార్డ్ ,27వ,29వ వార్డు పలు వార్డు లో రోడ్లు డ్రైనేజీలు వేయాలని...ఈ రోజు జరిగిన మున్సిపల్ కౌన్సిలో ఛైర్మన్ కె.యస్ రఘు గారికి మరియు మున్సిపల్ కమిషనర్






గారిని మరియు 26వ.వార్డ్ కౌన్సిలర్ నీలకంఠ వీరందరి వినతిపత్రం సమర్పించడం జరిగింది... కానీ నేను చైర్మన్ గారి పట్ల హుందాగా గౌరవంగా ప్రవర్తించి మా కాలనీ మరియు ప్రస్తుతం చైర్మన్ ఉండేటువంటి 27వ. రోడ్లు డ్రైనేజీలు వేయామాంటే ఛైర్మన్ నాతో మరియు వార్డు ప్రజలతో వాదించడం సరికాదు.. కానీ తదనంతరం వారు రోడ్డు డ్రైనేజీల కమిషనర్ ఛైర్మన్ కౌన్సిలర్ నాకు కాలనీ ప్రజలకు రోడ్లు డ్రైనేజీలు వేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమంలో పందికోన ఈరన్నతెలుగుదేశం పార్టీ నాయకులుమరియు నెహ్రూ కాలనీ ప్రజలు మరియు వాల్మీకి గిడ్డయ్య పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# అన్నా క్యాంటీన్లలో పారిశుద్ధ్యం లోపిస్తే కఠినచర్యలు తప్పవు.

కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 31.**

అన్నా క్యాంటీన్లలో పారిశుద్ధ్యం లోపిస్తే నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. గురువారం ఉదయం నగరంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లను, ఎమ్మార్ పల్లి లోని యాచకుల సహాయక కేంద్రాన్ని అధికారులతో కలసి పరిశీలించారు. అన్నా క్యాంటీన్లు పరిశుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్నా క్యాంటీన్ల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్యాంటీన్లోనికి ఆహార పదార్థాలు తీసుకురాక ముందే శుభ్రం చేయాలని అన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. టోకెన్లు ఆన్లైన్ ద్వారానే పంపిణీ చేయాలని, నిర్ణీత సమయంలో ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలని అన్నారు. ఆహార పదార్థాలు అందించే వారు ఖచ్చితంగా ధరించాలని, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని అన్నారు. ప్రతి అన్నా క్యాంటీన్ వద్ద సమయాలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని

అన్నారు. యాచకుల పునరావాస కేంద్రంలో ఉన్న వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు, అన్నా క్యాంటీన్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# రహదారి వ్యవసాయానికి కీలకం

**ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనగేశ్వర్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారినీ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జులై 31 గురువారం ఈ వినతిలో ఆయన కర్నూలు నుంచి ఎమ్మిగనూరుకు ఉన్న రహదారిని జాతీయ రహదారి స్థాయికి మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి వ్యవసాయానికి కీలకంగా ఉండడంతో పాటు, మంత్రాలయం, ఆదోని వంటి ప్రధాన కేంద్రాలను కలుపుతుంది. ప్రస్తుతం ఈ రహదారి దుర్గతిలో ఉండటంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఆటంకంగా మారింది. అత్యవసర వైద్యసేవలందకుండా ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని తెలియజేశారుఈ రహదారి జాతీయ రహదారి స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం వల్ల ప్రాంతీయ అనుసంధానత మెరుగవుతుంది, వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఇతర వాణిజ్య సరుకుల రవాణా సులభతరం అవుతుందన్నారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు త్వరగా అందించేందుకు వీలవుతుంది. దీనివల్ల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, గ్రామీణ ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే అవకాశాలు ఏర్పడతాయని తెలియజేశారు. దానికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే ఈ రహదారిని నిర్మించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఎమ్మెల్యే గారి వెంట కేంద్ర మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు కర్నూలు ఎంపీ నాగరాజు మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామీణ వైద్యానికి పెద్ద పీట... మాండ్ర ,గిత్త







**రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయం ప్రారంభోత్సవాలు.**

**మాండ్ర ,ఎమ్మెల్యే గిత్తలకు ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు.**

**నందికొట్కూర్, జులై :31:( ఉత్తేజిత ప్రతినిధి):**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఉండేందుకు కోసం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ,నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు అన్నారు . గురువారం జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రైతు భరోసా కేంద్రం గ్రామ సచివాలయాలను వారు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన మాండ్రా, గిత్త లకు గ్రామ టిడిపి నాయకులు ఘన స్వాగతం అనంతరం జరిగిన ప్రారంభోత్సవాల సభలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమము జోడె ద్దులుగా కొనసాగు ఇస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. ఇప్పటికే ఎన్నికల హామీలుగా ఇచ్చినటువంటి హామీలను నెరవేస్తున్నటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లి బ్యాంక్ అకౌంట్ లలో నిధులను జమ చేయడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి నిధులను కేటాయిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని వారు తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా పేదలకు పెన్షన్లు, అవసరమైన సర్టిఫికెట్లను అందజేస్తూ ప్రజల అవసరాలను తీరుస్తున్నారని వారు అన్నారు. పారుమంచాల గ్రామంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఒకేరోజు ప్రారంభించడం పై వారు హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యాలయం ద్వారా ప్రజలకు అధికారులు చేరువై ప్రజల అవసరాలను తీర్చాలని వారు పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పారుమంచాల గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం, టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ మందటి వెంకటరమణారెడ్డి, మార్కెట్ యాడ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్,క్లస్టర్ ఇంచార్జ్ గిరీశ్వర్ రెడ్డి, టిడిపి గ్రామ నాయకులు మాధవరం దేవ సహాయం, డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామ స్వామివారి ఆలయంలో వైభవంగా శ్రీరామపట్టాభిషేకం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 31**





వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామస్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం 11 - 12 గం.ల వరకు శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. తరువాత యాగశాల పూజ, ఉదయం 6.30 గంటలకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు విశేషంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ, రాత్రి 8 గంటలకు గరుడ వాహనంపై శ్రీపట్టాభిరాముడు విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మీ, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చరిత్రలో ఒక మైలురాయి: ఎంఈఓ జ్యోతి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జులై 31**



ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుని పదవి విరమణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని సి.బెళగల్ మండల విద్యాశాఖ అధికారులు జ్యోతి, ఆదాం భాషలు అన్నారు. గురువారం సి.బెళగల్ మండలం బురాన్ దొడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రమ్మ పదవి విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులకు విద్యయే వృత్తిగా భావించి విద్యార్థుల అభ్యున్నతికి సావిత్రమ్మ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని, సమాజంలో అందరికంటే ఉపాధ్యాయుడికి తగిన గౌరవం లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు మానవతా విలువలు పెంపొందించాలని కోరారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్య అభ్యసించేలా చేయాలని తల్లిదండ్రులను కోరారు. నేటి సమాజంలో విద్యయే పిల్లలకు సరైన ఆస్తి అని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సావిత్రమ్మ ఒకానొక దశలో క్యాన్సర్ తో జయించి, విద్యార్థులను తీర్చిదిద్దని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దిశా నిర్దేశంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఈఓ లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు సత్యవేదమ్మ, మండలాల్లోని ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకులు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్తు స్పాట్ మీటర్లు రద్దుకై ఆగస్టు 2న కెవిపిఎస్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయండి ప్రజా సంఘాలకు సిఐటియు కెవిపిఎస్ ఆహ్వానం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జులై 31 గురువారం**



కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆదానే కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు ప్రజలకు రైతులకు వ్యాపారస్తులకు ఆర్థిక ఆర్థిక భారం కోట్లాది రూపాయల అపరాధ రుసుము చెల్లించాలని ఒత్తిడి చేయడానికి ప్రభుత్వము సన్నాహాలు చేస్తుందని అందువల్ల ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇవ్వగలములో ఇచ్చిన హామీలు స్మార్ట్ మీటర్లను పగలగొట్ట మనీ బహిరంగ సభలో పాదయాత్రలో పిలుపునిచ్చారు కానీ ఆచరణలో చిన్న వ్యాపారస్తులపై వారి ఆదేశాలు లేకుండా స్మార్ట్ మీటర్లను దుకాణాలకు బిగించడం సరైంది కాదన్నారు ఒకపక్క విద్యుత్ శాఖ మంత్రి స్మార్ట్ మీటర్లను పెట్టడం లేదని పత్రికలకు ప్రకటన ఇచ్చినప్పటికీ రాష్ట్ర విద్యుత్తు చైర్పర్సన్ విజయ నందన్ అధికారులకు స్మార్ట్ మీటర్లు దశలవారీగా బిగించాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి ప్రజలకు ఆర్థిక భారం కి వ్యతిరేకంగా ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు కుల సంఘాల చేతుర్తిదారులు కార్మికులు రైతులు చిన్న వ్యాపారస్తులు అసంఘటితరంగా కార్మికులు స్కీం వర్కర్స్ తదితర ప్రజలు స్మార్ట్ మీటర్లు రద్దుకై మరియు

సర్దుబాటు చార్జీలు ప్రభుత్వమే భరించాలని ఈ సమస్యలపై ఆగస్టు రెండో తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కెవిపిఎస్ కార్యాలయంలో జరుగు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు కేవీపీఎస్ మండల కార్యదర్శి బి రాముడు కెవిపిఎస్ మండల నాయకులు రాజా రమేష్ ప్రచారంలో పాల్గొన్నారు

# ఏసీబీ అధికారుల దాడులు - పట్టుబడ్డ ఆర్డిఓ ఆఫీసులో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్

**నందికొట్కూర్, జులై :31 :( ఉత్తేజిత ప్రతినిధి ):**



:- పొలం ఆన్ లైన్ ఎక్కించేందుకు 50,000 లంచం డిమాండ్.

జూపాడుబంగ్లా రైస్ మిల్లు దగ్గర డబ్బు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

జూపాడుబంగ్లా మండలంలో ఆత్మకూర్ రెవెన్యూ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆర్ రమేష్ అనే వ్యక్తిని కర్నూలు ఏసీబీ డీఎస్పీ సోమన్న ఆధ్వర్యంలో సీఐ కృష్ణయ్య ఎస్సై సుబ్బరాయుడులు గురువారం సీనియర్ అసిస్టెంట్ ప్రత్యక్షంగా లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. జూపాడు బంగ్లా మండలంలోని 80 బన్నూరు గ్రామ పొలిమేరలోని సర్వేనెంబర్ 568 లో గల ఒక ఎకరా భూమి తన తల్లి శంకరమ్మ పేరుతో ఆన్ లైన్ లో ఉండగా ఆమె మరణించడంతో వారసత్వంగా ఆమె కుమారుడు ఈశ్వరయ్య పేరు మీద ఆన్ లైన్ చేయవలెనని స్థానిక రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన లాభం లేకపోవడంతో ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆర్ రమేష్ ను సంప్రదించడం జరిగింది. పొలమును ఈశ్వరయ్య పేరుతో ఆన్ లైన్ చేయాలంటే 50 వేల రూపాయలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అందుకు అంగీకరించిన రైతు పదివేల రూపాయలను ముందుగానే ఇవ్వడం జరిగిందని ఏసీబీ అధికారులకు సీనియర్ అసిస్టెంట్ రమేష్ తెలిపారు. 40 వేల రూపాయలను ఈరోజు ఇచ్చేందుకు రైతు అంగీకరించడంతో ఇక్కడ వచ్చి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్40 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా కర్నూల్ ఏసీబీ డిఎస్పి సోమన్న బృందం ప్రత్యక్షంగా పట్టుకోవడం జరిగింది. సీనియర్ అసిస్టెంట్ రమేష్ ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది.

# పుస్తకం లాంటిదే మన జీవితం !

తిరుమల: కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం

మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

# విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్..

## ఉచితంగా స్పోర్ట్స్ సూట్, షూస్



తెలంగాణ: ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి నడుం బిగించింది. పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థినులకు ఉచితంగా స్పోర్ట్స్ షూస్, సూట్లు ఇవ్వాలని నిర్ణయించింది. అంతేకాదు, ఐటీఐ కళాశాలలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేస్తోంది. మరిన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేయనుంది. ఈ సంస్కరణలు విద్యారంగంలో ఎలాంటి మార్పులు తీసుకొస్తాయో చూడాలి.

తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్ర విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు చేసింది. రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. అలానే విద్యార్థుల కోసం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తోంది. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తుంది. ఈ పాఠశాలలో అన్ని హంగులు కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ విద్యార్థులందరికీ ఉచితంగా స్పోర్ట్స్ షూస్ , సూట్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివే విద్యార్థినిలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కేజీవీబీల్లో చదివే విద్యార్థినిలకు స్పోర్ట్స్ సూట్, షూస్ ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల లక్ష మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. పాఠశాల విద్యా అధికారులు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించారు. సమగ్ర శిక్ష పీఏబీలోనూ కేంద్రం దీనికి అనుమతి ఇచ్చింది. దీనికి అయ్యే ఖర్చులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇవ్వనున్నది. సర్కార్ నిర్ణయం పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇక తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగాఐటీఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసి.. అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నారు. అలానే రూ. 200 కోట్లు ఖర్చుతో.. సుమారు 20-25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు చేపట్టింది. అలానే రాజన్న ఆలయంలో వేదాలకు సంబంధించిన ఆల్ ఇండియా పరీక్షలు నిర్వహించారు. ఇక రానున్న భవిష్యత్తులో వేములవాడ ప్రాంతంలో మరిన్ని విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. హాస్టల్ విద్యార్థుల కోసం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచింది. అలానే ప్రీప్రైమరీ తరగతులను ఏర్పాటు చేసింది. ఇక ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే వారికి ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్, షూస్, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ కృషి వల్ల ఈ సంవత్సరం గవర్నమెంట్ స్కూళ్లో జాయిన్ అయిన విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరతారని అధికారులు చెబుతున్నారు.

# ఆ ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలు నిర్మించవద్దు



తెలంగాణ: తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాంటి ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలు కట్టవద్దని రిక్వెస్ట్ చేశారు. ఇంతకు అవి ఎలాంటి ప్రదేశాలంటే ప్రభుత్వ స్థలాలు. అవును సర్కార్ జాగాల్లో ప్రార్థనా మందిరాలైన గుడి, చర్చి, మసీదు వంటి వాటిని నిర్మించవద్దని మంత్రి పొన్నం తెలిపారు. ప్రార్థనా మందిరాలు ఏవైనా సరే.. సర్కార్ భూముల్లో ఉండరాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ప్రకటన చేశారు. అయితే పొన్నం ఈప్రకటన చేయడానికి కారణం.. తాజాగా బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో పెద్దమ్మ తల్లి ఆలయం విషయంలో జరిగిన వివాదం. ఇటీవల ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇది కాస్త వివాదానికి కేంద్ర బిందువుగా మారింది.

తాజాగా మంత్రి పొన్నం దీనిపై స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలం ప్రభుత్వ భూమి అని.. దానిని సర్కార్ అవసరాల కోసం వినియోగించుకోవాలని తమ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. అయితే కొందరు కావాలనే దేవుళ్లను తీసుకుపోయి ప్రభుత్వ స్థలంలో పెట్టి వివాదం చేస్తున్నారని మంత్రి పొన్నం మండిపడ్డారు. ఇది ఏమాత్రం సరైన చర్య కాదని ఆయన అన్నారు. పైగా తమది సెక్యులర్ ప్రభుత్వమే అని.. అయినా సరే.. దేవుడి పేర్లతో ఓట్లడిగేవాళ్లు, రాజకీయాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని మంత్రి పొన్నం హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాల కోసం ఉపయోగించే రీతి ఇది కాదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

నాలుగైదు రోజుల క్రితం బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీలో.. ప్రభుత్వ స్థలంలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని అధికారులు కూల్చేశారని ఆరోపిస్తూ.. ఆ కాలనీవాసులు ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకురాలు మాధవీలత ఆ ప్రాంతానికి చేరుకుని వారికి మద్దతుగా నిలిచారు. వర్షంలో తడుస్తూనే నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి.. అక్కడ నుంచి తరలించారు. దీన్ని ఉద్దేశించే.. నేడు మంత్రి పొన్నం ప్రార్థనా మందిరాల నిర్మాణానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో త్వరలోనే కాంగ్రెస్ బీసీ నేతలైన మాజీ కేంద్ర మంత్రి శివ శంకర్, రాష్ట్ర మాజీ మంత్రి ముఖేశ్ గౌడ్ విగ్రహాలు పెడతామని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి, బీసీలకు వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఆ ఇద్దరు నేతల విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే దీనిపై ప్రకటన చేస్తామన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్..!

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్ అయినట్లు తెలిసింది. కాంగ్రెస్ అభ్యర్థిగా గత ఎన్నికల్లో ఇక్కడి నుంచే పోటీ చేసిన మహ్మద్ అజారుద్దీన్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. మైనారిటీల విజ్ఞప్తి మేరకు అధిష్టానం అజారుద్దీన్ వైపే మొగ్గు చూపినట్లు తెలిసింది. అయితే అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇక హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలాన్ని చాటడానికి ఈ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. బీఆర్ఎస్, బీజేపీ కూడా విజయం కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాయి.



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది హాట్ టాఫిక్‌గా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో ఇక్కడ బైపోల్ రాగా.. అధికార కాంగ్రెస్ నుంచి ఎవరు పోటీ చేస్తారనే విషయం ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యర్థి ఎంపికపై ఓ క్లారిటీ ఇచ్చారు. స్థానిక వ్యక్తికే టికెట్ ఇస్తామని ప్రకటించారు.

ఈ ఉప ఎన్నికకు కాంగ్రెస్ నుంచి పలువురి పేర్లు చర్చల్లో ఉన్నాయి. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన భారత మాజీ క్రికెటర్, సీనియర్ కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్ , దివంగత నేత పీజేఆర్ కూతురు విజయారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్, నాంపల్లి నుంచి పోటీ చేసి ఓడిపిపోయిన ఫిరోజ్ ఖాన్ తదితరులు రేసులో ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్ మైనారిటీ ప్రతినిధులు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను కలిశారు. కేబినెట్‌లో మైనారిటీలకు ప్రాతినిధ్యం లేనందున.. కనీసం ఈ ఉప ఎన్నిక టికెట్‌ను తమ వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో వారు అజారుద్దీన్ పేరును బలంగా బలపరిచినట్లు సమాచారం. ఈ విజ్ఞప్తిని పీసీసీ చీఫ్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా.. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అజారుద్దీన్ వైపే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయమై తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లు సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తున్నట్లు తెలిసింది. అభ్యర్థిగా అజారుద్దీన్ పేరును ఫిక్స్ అయ్యారని.. అధికారికంగా ప్రకటించటం ఒక్కటే మిగిలి ఉందని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటు న్నాయి. కాగా, ఈ నిర్ణయంపై ఫిరోజ్ ఖాన్ అసహనం వ్యక్తం చేశారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన.. గెలిచే వారికే అవకాశం ఇవ్వాలని అన్నారు. స్థానికులకే టికెట్ ఇస్తామనటం సరికాదన్నారు. రాహుల్, ప్రియాంక ఎక్కడ్నుంచి ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఓసారి తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. కాగా, ఈ ఉప ఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటు న్నాయి. హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలాన్ని చూపించడానికి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇది ఒక బలమైన సంకేతంగా కాంగ్రెస్ భావిస్తుంది. ఈ ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనుందని.. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. బీజేపీ సైతం జూబ్లీహిల్స్ బైపోల్‌లో విజయం సాధించి సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది.

# 'చంపి ఫేమస్ అయిపోతా'..

రంగారెడ్డి: కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో జరిగిన దారుణం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. గ్రామానికే చెందిన ఓ యువకుడితో ఫోన్‌లో మాట్లాడుతోందనే నెపంతో తన అక్క రుచిత (21)ను తమ్ముడు రోహిత్ గొంతు నులిమి హత్య చేశాడు. ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవా.. అంటూ కిరాతకంగా చంపేశాడు. తండ్రి ఫిర్యాదులో పోలీసులు రోహిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. 'ఫేమస్' అవ్వాలనే విపరీత ఆలోచనతోనే రోహిత్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. పోలీసుల దర్యాప్తులో రోహిత్ ఫోన్‌లో గుర్తించిన ఒక ఇన్‌స్టాగ్రామ్ రీల్ ఈ కేసును కీలక మలుపు తిప్పింది. హత్య ముందు రోహిత్ ఇన్‌స్టాలో ఓ వీడియో పోస్టు చేశాడు. 'బాగా ఫేమస్ అవ్వాలి మామా.. బాగా బతికి పేరు తెచ్చుకునే ఓపిక లేదు.. బాగా చంపి ఫేమస్ అయ్యేదా' అనే డైలాగ్‌తో ఉన్న ఆడియోతో రోహిత్ రీల్ చేశాడు. ఆ వీడియో పోస్ట్ చేసిన కాసేపటికే తమ్ముడు రోహిత్ అక్క రుచితను దారుణంగా గొంతు నులిమి చంపేశాడు. ముందు పరువు హత్యగా భావించగా.. పథకం ప్రకారం 'ఫేమస్' అవ్వటం కోసమే హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. రుచిత తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన యువతలో పెరుగుతున్న విపరీత పోకడలు, సామాజిక మాధ్యమాల ప్రభావం ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో తెలియజేస్తోంది. త్వరగా ఫేమస్ అయిపోవాలని కొందరు నేరాలకు పాల్పడటం, హింసాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం వంటి ధోరణులు ఆందోళన కలిగిస్తున్నాయి. లైకులు, షేర్లు, ఫాలోవర్ల కోసం యువత ఎంతకైనా తెగించడానికి సిద్ధపడుతున్నారు.


# డమ్మీ బ్యాంకు పెట్టి రూ.140 కోట్లు కొట్టేశారు..

తెలంగాణ: ప్రధాన మంత్రి ముద్రా యోజన పేరుతో డమ్మీ బ్యాంకు పెట్టి నిరుద్యోగులు, అమాయకుల నుంచి రూ. 140 కోట్లు కొల్లగొట్టిన తిప్పెనేని రామదాసప్ప నాయుడు, అతని కుమారుడు సాయికిరణ్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. 'ముద్రా అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ' పేరుతో కేంద్ర పథకాలను అడ్డం పెట్టుకుని, ఉద్యోగాలు, అధిక వడ్డీ ఆశచూపి వీరు మోసానికి పాల్పడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా నమోదైన కేసుల దర్యాప్తులో భాగంగా వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

డమ్మీ బ్యాంకు పెట్టి రూ.140 కోట్లు కొల్లగొట్టిన తండ్రీకొడుకులను పోలీసులు అరెస్టు చేశారు. అమాయకులు, నిరుద్యోగ యువకులను టార్గెట్ చేసి వీరు భారీ మోసానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అడ్డంపెట్టుకొని డమ్మీ బ్యాంకు ఏర్పాటు చేసి కోట్లు కొట్టేసినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన స్కీమ్, సొసైటీలో డిపాజిట్ల పేరుతో ఏపీకి చెందిన తిప్పెనేని రామదాసప్ప నాయుడు, అతని కుమారుడు సాయికిరణ్ ఈ మోసాలకు పాల్పినట్లు తెలిపారు. రామదాసప్ప నాయుడును అమరావతిలో, సాయికిరణ్‌ను మంగళవారం హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిని నాంపల్లి కోర్టులో హాజరుపరిచి చంచల్‌గూడ జైలుకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐడీ చీఫ్ శిఖా గోయల్ వెల్లడించారు. పోలీసులు ప్రకారం.. ఏపీకి చెందిన రామదాసప్ప నాయుడు, సాయికిరణ్ మరికొంతమందితో కలిసి 'ముద్రా అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్'ని స్థాపించారు. ఇది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థ అని.. త్వరలో బ్యాంకుగా మారబోతోందని విస్తృతంగా ప్రచారం చేశారు. తెలుగు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి 2 వేల మందికి 'గవర్నమెంట్ మార్కెటింగ్ సూపర్ వైజర్లుగా' ఉద్యోగాలు ఆఫర్ చేశారు. సొసైటీ సభ్యులందరూ శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులవుతారని నమ్మించారు. ఈ ప్రకటనలను నమ్మి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి అనేక మంది నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగాల్లో చేరేందుకు ఆసక్తి చూపిన వారి నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లను డిపాజిట్‌గా తీసుకున్నారు. అనంతరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో 330 బ్రాంచీలను తెరిచి, 1600 మంది ఉద్యోగులను నియమించారు. వీరి నుంచి సెక్యూరిటీ కింద షేర్ క్యాపిటల్, ఇన్వెస్ట్‌మెంట్ బాండ్ల పేరుతో భారీగా డబ్బులు సేకరించారు. మార్కెటింగ్ సూపర్ వైజర్లుగా చేరిన వారికి సొసైటీలో డిపాజిట్లు చేయించాలనే టార్గెట్లు విధించారు. ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ పూర్తి స్థాయిలో బ్యాంకుగా పనిచేస్తుందని, రైతులు, నిరుద్యోగ యువకులు తమ సొసైటీలో పెట్టుబడులు పెడితే అధిక వడ్డీతో లాభాలు వస్తాయని నమ్మబలికారు. ఈ విధంగా రైతులు, రోజువారీ కూలీలు, చిన్న వ్యాపారుల నుంచి డిపాజిట్లు, ఏపీఐఐసీ లిమిటెడ్ ప్లాట్లలో పెట్టుబడుల పేరుతో రూ. 140 కోట్లు సేకరించారు. డబ్బులు సేకరించిన తర్వాత సొసైటీలో డిపాజిట్ చేసిన వారికి తిరిగి చెల్లింపులు చేయకుండా ఉద్యోగుల వద్ద తీసుకున్న సెక్యూరిటీ డిపాజిట్లు వెనక్కి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనపై తెలంగాణ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులన్నింటినీ సీఐడీ దర్యాప్తు చేపటింది. దర్యాప్తులో భాగంగా తిప్పెనేని రామదాసప్ప నాయుడు, సాయికిరణ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# సైబర్ కేటుగాడికి షాకిచ్చిన మహిళ..

హైదరాబాద్: ఓ మహిళ తన తెలివితేటలతో సైబర్ మోసాన్ని అడ్డుకుంది. ట్రూకాలర్‌లో 'యాక్సిస్ బ్యాంక్' అని కనిపించిన నంబర్ నుంచి ఆమెకు కాల్ రాగా సమయస్ఫూర్తితో వ్యవహరించి మోసాన్ని అడ్డుకుంది. తన భర్త పేరు తప్పుగా చెప్పటంతో ఇది మోసమని గ్రహించి వెంటనే కాల్ పెట్టేసింది. ఈ ఘటన సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. నకిలీ ఫోన్ కాల్స్, లింకులు, వాట్సాప్, టెలిగ్రామ్ ఫైల్స్, ఎస్సెమ్మెస్‌లతో అమాయకులను బురిడీ కొట్టించి వారి ఆర్థిక లావాదేవీలను కొల్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే, అలాంటి ఓ మోసగాడికి హైదరాబాద్‌లో ఓ మహిళ తన తెలివితేటలతో గట్టి షాకిచ్చింది. ట్రూకాలర్ యాప్‌లో 'యాక్సిస్ బ్యాంక్' అని చూపించినప్పటికీ.. ఆమె అప్రమత్తతతో మోసం బారిన పడకుండా బయటపడింది. ఒక్క ప్రశ్నతో సైబర్ కేటుగాడి ఆశల్ని తలకిందులు చేసింది. ఈ మేరకు జరిగిన ఘటనను ఓ వ్యక్తి ట్విట్టర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'మా సహోద్యోగి ఒకరికి మంగళవారం ఒక ఫోన్ కాల్ వచ్చింది. ట్రూకాలర్‌లో 'యాక్సిస్ బ్యాంక్' అని కనిపించడంతో ఆమె పెద్దగా



అనుమానించలేదు. అవతలి వ్యక్తి (సైబర్ కేటుగాడు) 'మేడం, ఇప్పుడే మీ హస్బెండ్‌తో మాట్లాడాం. మీకు లోన్ ప్రాసెస్ చేయమని చెప్పారు.. మీరు వివరాలు ఇస్తే మొదలుపెడతాము' అని ఫోన్‌లో చెప్పాడు. మోసగాడి మాటలు విన్న ఆమెకు వెంటనే అనుమానం వచ్చింది. తన భర్త గురించి ఎలాంటి సమాచారం లేకుండానే లోన్ గురించి ఫోన్ చేయటంపై వెంటనే అప్రమత్తమైంది. వెంటనే 'చాలా సంతోషం అండీ.. మా ఆయనతో మాట్లాడారు కదా.. ఆయన పేరు చెప్పండి' అని అడిగింది. ఈ ఊహించని ప్రశ్నతో మోసగాడు ఒక్కసారిగా ఖంగుతున్నాడు. ఏదో ఒకటి చెప్పాలి కాబట్టి.. ఆమె లాస్ట్ నేమ్‌ను చెప్పాడు. అయితే అది ఆమె తండ్రి పేరు.. ఆయన చాలా కాలం క్రితమే మరణించాడు. సైబర్ కేటుగాడు సమాధానంతో ఆమెకో క్లారిటీ వచ్చింది. అది ఫేక్ కాల్ అని భావించి వెంటనే ఫోన్ పెట్టేసింది. ఇలా సైబర్ కేటుగాడి ఎత్తులను ఆ మహిళ ఒక్క ప్రశ్నతో తలకిందులు చేసింది. ఈ ఘటన సైబర్ మోసగాళ్లు ఎంత తెలివిగా వ్యవహరిస్తున్నారో, మన వ్యక్తిగత వివరాలను ఎలా సేకరిస్తున్నారో తెలియజేస్తుంది. ట్రూకాలర్ వంటి యాప్‌లు నంబర్‌ను గుర్తించినప్పటికీ.. కాల్ చేసేవారి ఉద్దేశాన్ని గుర్తించలేవు. ఈ ఘటనలో ఆ మహిళ చూపిన అప్రమత్తత, తెలివితేటలు అందరికీ ఆదర్శప్రాయం. ఇలాంటి మోసగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే.. ఎవరికీ మీ వ్యక్తిగత లేదా ఆర్థిక వివరాలను ఫోన్ ద్వారా లేదా అపరిచిత లింకుల ద్వారా తెలవపద్దు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే సంబంధిత బ్యాంకు లేదా సంస్థ అధికారిక వెబ్‌సైట్ లేదా కస్టమర్ కేర్‌ను నేరుగా సంప్రదించి నిర్ధారించుకోవడం ఉత్తమం.



# కీలక నిర్ణయం తీసుకున్న దక్షిణ మధ్య రైల్వే..

తెలంగాణ: దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో భాగంగా.. హైదరాబాద్ నుంచి వెళ్లే ప్రయాణికులు రైళ్లు వెళ్లే తేదీలను గమనించి ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని సూచించారు. నాన్ ఇంటర్ లింకింగ్ పనుల్లో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా సెప్టెంబర్ 9వ తేదీన చర్లపల్లి నుంచి దర్భంగా వెళ్లే రైలు, ఆగస్టు 21, 28న హైదరాబాద్ నుంచి రాక్సౌల్‌కు వెళ్లే రైళ్లను రద్దు చేశారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ప్రయాణించే వారు రద్దు చేసిన రైళ్ల తేదీలను గమనించి.. తమ ప్రయాణ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ నిర్ణయం ఆగ్నేయ రైల్వే చక్రధర్‌పూర్ డివిజన్ ఝార్సుగూడ గూడ్స్ యార్డ్ పునర్నిర్మాణంలో భాగంగా తీసుకున్నారు.

**రద్దు అయిన కీలక రైళ్లు..**

ప్రయాణికులు గమనించాల్సిన ముఖ్యమైన రైళ్ల రద్దు వివరాలు ఇక్కడ ఉన్నాయి.. దర్భంగ-చర్లపల్లి (17008) రైలు: ఆగస్టు 29, సెప్టెంబర్ 12 తేదీల్లో రద్దు. చర్లపల్లి-దర్భంగ (17007) రైలు: సెప్టెంబర్ 9న రద్దు. హైదరాబాద్-రాక్సౌల్ (17005) రైలు: ఆగస్టు 21, 28 తేదీల్లో రద్దు. రాక్సౌల్-హైదరాబాద్ (17006) రైలు: ఆగస్టు 24, 31 తేదీల్లో రద్దు.

మరికొన్ని రైళ్లను కూడా రైల్వే అధికారులు వెల్లడించారు.. వాటిలో.. వాస్కోడ గామా-జసిది (17321): ఆగస్టు 22న రద్దు. జసిది-వాస్కోడ గామా (17322): ఆగస్టు 25న రద్దు. చర్లపల్లి-రాక్సౌల్ (07051): ఆగస్టు 30న రద్దు. రాక్సౌల్-చర్లపల్లి (07052): సెప్టెంబర్ 2న రద్దు. చర్లపల్లి-రాక్సౌల్ (07005): సెప్టెంబర్ 1న రద్దు. రాక్సౌల్-చర్లపల్లి (07006): సెప్టెంబర్ 4న రద్దు. హెచ్.ఎస్. నాందేడ్-సంత్రగచి (12767): సెప్టెంబర్ 8న రద్దు. సంత్రగచి-హెచ్.ఎస్. నాందేడ్ (12768): సెప్టెంబర్ 10న రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

**అమృత్ భారత్ స్టేషన్ పథకం..**

ఇదిలా ఉండగా.. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనుల కారణంగా.. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే లేదా అక్కడికి చేరుకునే పలు రైళ్ల రాకపోకల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కొన్ని రైళ్లను తాత్కాలికంగా చర్లపల్లి, నాంపల్లి, కాచిగూడ వంటి ఇతర స్టేషన్లకు దారి మళ్లించారు. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలను ఖరారు చేసుకునే ముందు, రైల్వే వెబ్‌సైట్‌లు, యాప్‌లు లేదా రైల్వే విచారణ కేంద్రాలను సంప్రదించి.. తాజా సమాచారాన్ని తెలుసుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

# 18 గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లే..



తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సర్వం సిద్ధం అయ్యింది. రాష్ట్ర ఎన్నికల అధికారులు స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి.. నోటిఫికేషన్ విడుదల చేయడమే మిగిలింది. తెలంగాణ హైకోర్టు కూడా సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికల నిర్వహణకు సమయం దగ్గర పడుతుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేసిన బిల్లు ఆమోదం పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం వెల్లడవ్వలేదు. ఈ అంశం ఓ కొలిక్కి వస్తే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందంటున్నారు. ఇదిలా ఉంటే ఓ ఆసక్తికర వార్త వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలోని ఓ మండలంలో ఉన్న 18 గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్టే అని చెబుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా .. పటాన్ చెరువు, జిన్నారం మండలాల్లోని 18 గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ఇందుకు గాను 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌కు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవవర్మ ఆమోదం తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఆ 18 గ్రామ పంచాయతీలను స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నుంచి తొలగించనున్నారు. అలానే 18 ఈ గ్రామాల ఓటర్లను మున్సిపాలిటీలో కలపనున్నారు. దీంతో ఈ 18 గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లే అని చెబుతున్నారు. తెలంగాణ కేబినెట్ రాష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తూ తీర్మానం చేసింది. జిన్నారం, ఇంద్రేశంలను మున్సిపాలిటీలుగా ప్రకటించింది. ఈక్రమంలో వీటి పరిధిలోని అనగా పటాన్ చెరువులో 8, జిన్నారంలో 10 గ్రామాలను కొత్త మున్సిపాలిటీలో విలీనం చేసింది ప్రభుత్వం. ఈ నిర్ణయం వల్ల ఎంపీటీసీ స్థానాలతో పాటుగా ఒక ఎంపీపీ స్థానం కూడా తగ్గుతుందని అధికారులు తెలిపారు.

**ఉపాధి హామీ పథకానికి దూరం**

ఈ 18 గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో ఆ గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పథకానికి దూరం కానున్నారు. ఈ గ్రామాలు మున్సిపాలిటీల్లో కలవడం వల్ల ఇక నుంచి ఈ గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం వర్తించదు. గ్రామస్తులు ఈ అంశంపై స్పందిస్తూ.. ప్రభుత్వమే తమకు ఏదో ఒక ఉపాధి కల్పించేలా చూడాలని వేడుకుంటున్నారు.

# ఆగస్ట్ 1న శంకుస్థాపన.. రూపురేఖలు మారిపోతాయ్.!

ఆంధ్రప్రదేశ్: రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే గండికోటలో పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనుంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సాస్కి పథకం నిధులతో గండికోటలో పర్యాటక ప్రాజెక్టును చేపడుతున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆగస్ట్ ఒకటో తేదీన గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. ఈ విషయాన్ని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. దేశంలోనే పొడవైన తీర ప్రాంతం కలిగిన రాష్ట్రాలలో ఏపీ మూడో స్థానంలో ఉంది. పొడవైన తీరప్రాంతం, ఎన్నో చారిత్రక, వారసత్వ ప్రదేశాలు, సంస్కృతీ, సంప్రదాయాలకు నెలవైన ఆలయాలు ఏపీ సొంతం. ఈ నేపథ్యంలో ఏపీలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే



వైఎస్సార్ కడప జిల్లాలో ఉన్న గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసే పనిలో ఉంది. ఇందులో భాగంగా గండికోట పర్యాటక ప్రాజెక్టుకు ఆగస్ట్ ఒకటో తేదీన శంకుస్థాపన చేయనున్నారు.

ఈ విషయాన్ని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కేంద్రం సహకారంతో సాస్కి పథకం కింద గండికోట పర్యాటక ప్రాజెక్టును రూ. 78 కోట్లతో చేపట్టనున్నారు. ఆగస్టు 1న సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఆగస్ట్ ఒకటో తేదీ సీఎం చంద్రబాబు జమ్మలమడుగులో పర్యటిస్తారు. అక్కడ ఇంటింటికీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తైన తర్వాత మధ్యాహ్నం గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. అలాగే ఆగస్టు 2,3 తేదీల్లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు. ఉదయ్‌పూర్ ఎగ్జిబిషన్ ద్వారా పెట్టుబడిదారులను, పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆకర్షించనున్నట్లు వివరించారు. నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగే పార్ట్‌నర్ సమ్మిట్ ద్వారా వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భాగస్వామ్య సదస్సు ఏటా జరిగేదని.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏనాడు కూడా పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధానం అనుసరించలేదని మంత్రి కందుల దుర్గేష్ ఆరోపించారు. ఒక్క సమావేశం మొక్కుబడిగా నిర్వహించి మమ అనిపించారని సెటైర్లు వేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మళ్లీ భాగస్వామ్య సదస్సుల నిర్వహణపై దృష్టిపెట్టారని.. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తాయని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## డ్వాక్రా మహిళలకు అద్భుత అవకాశం..

ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం మరో సరికొత్త ఆలోచన చేస్తోంది. పట్టణాలలోని స్వయం సహాయక సంఘాలు సభ్యులుగా ఉండే మహిళలు, వీధి వ్యాపారుల ఉపాధి కోసం స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తోంది. ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ల ఏర్పాటు ద్వారా వినియోగదారులకు సమయం ఆదా కావటంతో పాటుగా వీధి వ్యాపారులు, డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించటానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం.

మహిళలు ఆర్థికంగా తమ సొంత కాళ్లపై నిలబడేలా, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే సాధికారత సాధ్యమని విశ్వసిస్తున్న ప్రభుత్వం.. ఆ క్రమంలోనే మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అనేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో పట్టణాలలోని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండే మహిళలు, వీధి వ్యాపారుల కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. పట్టణాలలో కొత్తగా స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తోంది. స్వయం సహాయక సంఘాలలోని మహిళలు, వీధి వ్యాపారుల ఉపాధి కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

సాధారణంగా మనం బజారుకు వెళ్లినప్పుడు ఒక్కో వస్తువును ఒక్కోచోట కొనుగోలు చేయాల్సి వస్తుంది. నగరాలలో అయితే డీమార్టులు, షాపింగ్ మాల్స్ అందుబాటులో ఉంటాయి. అదే పట్టణాలలో అయితే మధ్య తరగతి కుటుంబం మొదటగా వెళ్లేది బజారుకే.. నాణ్యమైన వస్తువులు అందుబాటు ధరలో ఎక్కడ దొరుకుతాయా అని ఒకటికి రెండుసార్లు గాలించి కొనుగోలు చేస్తుంటారు. అయితే ఈ బాధలు తప్పించేలా ప్రభుత్వం ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ల ఆలోచన చేస్తోంది.

ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌లో ఇంట్లోకి అవసరమైన వస్తువులు అన్నీ కూడా ఒకేచోట లభిస్తాయి. ఒకేచోట కొనుగోలు చేసి తీసుకెళ్లవచ్చు. ఏపీలో ఎనిమిదిచోట్ల ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ల ఏర్పాటు వలన వినియోగదారులకు సమయం ఆదా కావటంతో పాటుగా స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు, వీధి వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ అంటే 200 నుంచి 250 మంది ఒకేచోట వ్యాపారాలు చేసుకునే చోటు. వ్యాపారాలు చేసుకునేందుకు కావాల్సిన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుంది. ప్రత్యేకంగా రూపొందించిన కంటైనర్ షాపులు ఏర్పాటు చేస్తారు. ప్లగ్అండ్‌ప్లే విధానంలో వీటిని వాడుకోవచ్చు. అలాగే ఈ కంటైనర్‌పైన సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుచేసి వాటి ద్వారా షాపు అవసరాలకు కావాల్సిన విద్యుత్ ఉత్పత్తి చేస్తారు.

స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లలో నిత్యావసరాల నుంచి కాయగూరల వరకూ అన్నీ అందుబాటులో ఉంటాయి. తోపుడు బండ్ల మీద వ్యాపారాలు చేసేవారు, స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండే మహిళలకు వీటిని కేటాయించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇక స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లలో కేటాయించే షాపుల నుంచి వసూలు చేసే అద్దెలు, ప్రకటనల ఆదాయంతో వీటిని నిర్వహించనున్నారు.

## తిరుపతికి వెళ్లే పలు రైళ్లు రద్దు..



ఆంధ్రప్రదేశ్: రైలు ప్రయాణికులకు అలర్ట్.. దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లు రద్దు చేసింది. విజయవాడ గూడూరు సెక్షన్‌లో పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఆగస్ట్ నెలలో ఈ రైళ్లను రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించారు. తిరుపతికి వెళ్లే పలు రైళ్లు రద్దయ్యాయి. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది.

రైలు ప్రయాణికులకు ముఖ్య గమనిక. విజయవాడ – గూడూరు సెక్షన్ మూడో లైన్‌లో నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. అలాగే మరికొన్నింటిని దారి మళ్లించింది. మరికొన్ని రైలు సర్వీసులను పాక్షికంగా రద్దు చేశారు. ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలియజేశారు. విజయవాడ – గూడురు సెక్షన్‌లో ఇంటరలాకింగ్ పనుల కారణంగా తిరుపతికి వెళ్లే పలు రైళ్లు ఆగస్ట్ నెలలో రద్దయ్యాయి.

తిరుపతి – లింగంపల్లి – తిరుపతి రైలును (12733/12734) ఆగస్ట్ 17 నుంచి ఆగస్ట్ 19వ తేదీ వరకూ రద్దు చేశారు. రేణిగుంట – కాకినాడ టౌన్ – రేణిగుంట రైలు(17249/17250) ఆగస్ట్ 11వ తేదీ నుంచి ఆగస్ట్ 20వ తేదీ వరకూ రద్దు చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. తిరుపతి – ఆదిలాబాద్– తిరుపతి రైలు (17405/17406) ఆగస్ట్ 13 నుంచి ఆగస్ట్ 20 వరకూ వారం రోజుల పాటు రద్దు చేశారు. నర్సాపురం – ధర్మవరం – నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు (172476/17248) ఆగస్ట్ 11 నుంచి ఆగస్ట్ 19వ తేదీ వరకూ రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.

వీటితో పాటుగా విశాఖపట్నం తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు (22707) ఆగస్ట్ 14, 16,18 తేదీలలో.. అలాగే తిరుపతి – విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు (22708) ఆగస్ట్ 13, 15, 17వ తేదీలలో రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. తిరుపతి – నర్సాపూర్ రైలును(07131) ఆగస్ట్ 17వ తేదీ, నర్సాపూర్ – తిరుపతి రైలు (07132) ఆగస్ట్ 18వ తేదీ రద్దు చేశారు.



## ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం..

ఆంధ్రప్రదేశ్: దీపం–2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు జులై 31 చివరి తేదీ. వెంటనే సిలిండర్ బుక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే మూడో విడత సిలిండర్ బుకింగ్ ఆగస్టు 1 నుంచి ప్రారంభమవుతుంది. రాయితీ డబ్బులు నేరుగా మీ ఖాతాలో జమ అవుతాయి. ఇంకా డబ్బులు రాని వారు ఈ–కేవైసీ పూర్తి చేశారో లేదో చూసుకోండి. కొత్తగా వ్యాలెట్ విధానం కూడా ప్రవేశపెడుతున్నారు. మరిన్ని వివరాల కోసం మీ సచివాలయాన్ని సంప్రదించండి. 2వ విడతలో ఉచిత గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం జులై 31తో ముగియనుంది. ఈలోపుగా సిలిండర్ బుక్ చేసుకోవాలి.. గడువు దాటిన తర్వాత బుక్ చేసుకోవడం కుదరదు. ఈ విషయాన్ని గమనించి ఈ రెండు రోజుల్లోనే సిలిండర్ బుక్ చేసుకోని వాళ్లు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇక మూడో విడత ఉచిత సిలిండర్‌ను ఆగస్టు 1 నుంచి నవంబర్ 30వ తేదీ లోపు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లోగా లబ్ధిదారులకు ప్రభుత్వం రాయితీ డబ్బును బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తుంది.

దీపం పథకం కింద ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తోంది. మొదటి విడతలో 97.59 లక్షల కుటుంబాలకు సిలిండర్లు అందాయి. దీని కోసం రూ.764 కోట్ల రాయితీని అందించారు. రెండవ సిలిండర్‌ను 93.46 లక్షల మంది తీసుకుంటే.. వారికి రూ.747 కోట్ల రాయితీని జమ చేశారు.

అయితే 86 వేల మంది లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లకు సంబంధించిన సమస్యలు ఉండటంతో సబ్సిడీ డబ్బులు జమ కాలేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి సచివాలయ సిబ్బంది సహాయం చేస్తున్నారు. దీపం 2 పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ల లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా వ్యాలెట్ ద్వారా డబ్బులు జమ చేసేందుకు ఒక కొత్త విధానాన్ని ప్రవేశపెడుతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు పంజాబ్ నేషనల్ బ్యాంక్తో కలిసి కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టును మొదలుపెట్టామన్నారు.

ఈ పైలట్ ప్రాజెక్టుకు సంబంధించి వ్యాలెట్ విధానంలో 4,281 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి.. వారిలో 2,580 మంది ఈ యాప్ డౌన్‌లోడ్ చేయించామన్నారు. 1,184 మంది ఆ యాప్‌ను ఉపయోగించారని.. ఈ యాప్ ద్వారా వ్యాలెట్‌లో జమ చేసిన డబ్బుల్ని కేవలం సిలిండర్ కొనుగోలు చేసేందుకు మాత్రమే ఉపయోగించుకోవచ్చన్నారు. మూడో సిలిండర్ పంపిణీ సమయానికి ఈ వ్యాలెట్ విధానాన్ని పూర్తిగా పరిశీలిస్తామంటున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల డబ్బులు బ్యాంక్ అకౌంట్‌లలో జమకాని వారు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేశారో లేదో చెక్ చేసుకోవాలన్నారు మంత్రి మనోహర్.

## జైలు నుంచి రాగానే అరెస్ట్ చేశారు

ఆంధ్రప్రదేశ్: వైఎస్సార్‌సీపీ నేతకు పోలీసులు షాక్ ఇచ్చారు. మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్‌కు బెయిల్‌పై విడుదలైన వెంటనే ఆయన్ను రెంటచింతలలో టీడీపీ కార్యకర్తపై దాడి కేసులో అరెస్ట్ చేశారు.

వైఎస్సార్‌సీపీకి నేత, మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్‌కు పోలీసులు షాకిచ్చారు. కిషోర్‌పై నమోదైన పలు కేసుల్లో కోర్టులు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. ఆయన అలా జైలు నుంచి విడుదలయ్యారో లేదో.. ఇలా పోలీసులు



ఆయన్ను కుటుంబ సభ్యులు చూస్తుండ గానే అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో గుంటూరు జిల్లా జైలు దగ్గర కొద్దిసేపు హైడ్రామా నడిచింది. కిషోర్ జైలు నుంచి విడుదలవుతారని తెలిసి కుటుంబసభ్యులు అక్కడికి వచ్చారు.. వెంటనే ఆయన్ను అరెస్ట్ చేయడంతో కిషోర్ భార్య, కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులు పోలీసుల వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నంచేశారు.. కిషోర్‌ను తీసుకెళ్లడానికి వీల్లేదన్నారు. అయితే వారిని పోలీసులకు పక్కకు పంపించి కిషోర్‌ను తీసుకెళ్లిపోయారు. రెంటచింతలలో టీడీపీ కార్యకర్తపై దాడి చేసిన ఘటనలో నమోదైన కేసులో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు.

మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్ మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి అనుచరుడిగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అతడిపై మొత్తం 12 కేసులు నమోదు చేశారు పోలీసులు.. వీటిలో 11 హత్యాయత్నం కేసులు.. ఒక పీడీయాక్ట్ ఉంది. పీడీ యాక్ట్‌ను కోర్టు కొట్టేయగా.. మిగిలిన కేసుల్లో బెయిల్ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే కిషోర్‌పై మరికొన్ని కేసులు నమోదైనట్లు తెలుస్తోంది.

గత ప్రభుత్వం హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా.. తురకా కిషోర్ మాచర్ల వచ్చిన టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బోండా ఉమల కారుపై ఓ పెద్ద కర్రతో పొడిచి దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఆ తర్వాత కిషోర్‌కు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పదవి కూడా దక్కింది. ఆ తర్వాత టీడీపీ నేతలపై దాడులు చేసిన ఘటనలు కలకలం రేపాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వరుసగా కేసులు నమోదు చేశారు. అయితే తురకా కిషోర్ కొంతకాలం కనిపించకుండా మాయం అయ్యారు. ఏడు నెలల క్రితం కిషోర్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు తురకా కిషోర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై పోలీసులు ఇక ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరుసగా కేసులు నమోదు చేశారని.. మరికొన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కోర్టుకు తెలిపారు. అయితే ఈ తురకా కిషోర్ రిట్ పిటిషన్‌పై విచారణ చేసేందుకు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఒప్పుకోలేదు.. ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

## లారీలు వెళ్లకుండా అడ్డుకున్న ఏపీ అసెంబ్లీ స్పీకర్..

ఆంధ్రప్రదేశ్: స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం వెళుతుండగా రాజుపేట వద్ద ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ట్రక్కులను గుర్తించారు. గంగవరం పోర్టు నుంచి మాకవరంలోని పయనీర్ కంపెనీకి ముడిసరుకు తరలిస్తున్న ఆ ట్రక్కులను వెంటనే ఆపి బిల్లులు పరిశీలించారు. గతంలో అధికారులకు చెప్పినా పట్టించుకోక పోవడంతో స్వయంగా రంగంలోకి దిగిన స్పీకర్, వెంటనే ఆ ట్రక్కులను సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ చర్యతో తాళ్లపాలెం వంతెన ప్రమాదం నుంచి తప్పిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సొంత నియోజకవర్గమైన నర్సీపట్నం వెళుతుండగా ఆసక్తికర సన్నివేశం కనిపించింది. రాజుపేట దగ్గర అయ్యన్న వెళుతున్న మార్గంలో ఒకదాని వెంట మరొకటి ట్రక్కులు వెళుతున్నాయి.. వాటిని చూడగానే స్పీకర్‌కు అనుమానం వచ్చింది. వెంటనే



కారు ఆపమని చెప్పి కిందకు దిగారు.. రోడ్డుపై వెళుతున్న ట్రక్కుల్ని ఆపి ఆరా తీస్తే అసలు సంగతి బయటపడింది. విశాఖపట్నంలోని గంగవరం పోర్ట్ నుంచి నర్సీపట్నం నియోజకవర్గం మాకవరంలో ఉన్న పయనీర్ కంపెనీకి ఈ ట్రక్కులు వెళుతున్నాయి. ఈ లారీల్లో పయనీర్ కంపెనీకి ముడిసరకును తరలిస్తున్నట్లు గుర్తించారు. అయితే ఈ ట్రక్కులు ఓవర్ లోడ్‌తో వెళుతున్నట్లు అనుమానించిన స్పీకర్.. వారి దగ్గర ఉన్న బిల్లుల్ని పరిశీలించారు. ట్రక్కులు ఓవర్ లోడ్‌తో రావడం వల్ల రోడ్లు, తాళ్లపాలెం వంతెన దెబ్బతింటున్నాయని గతంలోనే అయ్యన్నపాత్రుడు ఆర్అండ్‌బీ, రవాణా శాఖ, ఆర్టీవో అధికారులకు చెప్పారట. కానీ ఇప్పటి వరకు ఆ ట్రక్కులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెబుతున్నారు. అయ్యన్నపాత్రుడు ఈ ట్రక్కుల్ని ఆపారు.. ఓవర్ లోడుతో వెళుతున్న ట్రక్కుల బిల్లుల్ని పరిశీలించారు. ఇంతలో సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అధికారులు అక్కడికి చేరుకో గా.. ఈ ట్రక్కులు ఓవర్ లోడుతో వెళుతున్నాయని వెంటనే సీజ్ చేయాలని అయ్యన్నపాత్రుడు వారిని ఆదేశించారు. ఈ ట్రక్కుల కారణంగా తాళ్లపాలెం వంతెన కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ క్రమంలో పోలీసులు 7 ట్రక్కుల్ని సీజ్ చేశారు.. కేసు కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రకుల్లో ఓవర్ లోడ్ కారణం గా రోడ్లు, బ్రిడ్జిలు కూలిపోవడంతో పాటుగా రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందంటు న్నారు. గతంలో అధికారులకు ఈ విషయాన్ని చెప్పినా చర్యలు తీసుకోకపోవడంతో ఈసారి స్పీకర్ స్వయంగా రంగంలోకి దిగారు. నియోజక వర్గ ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఇలా చేశారంటూ ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. మరి ఈ ట్రక్కుల అంశంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.. అయితే స్పీకర్ తనిఖీల తో దాదాపు 50 ట్రక్కులు వరకు నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

## రైతులకు ఎకరాకు రూ.20 లక్షలు..

 నెల్లూరు: జిల్లా కరేడులో ఇండోసోల్ పరిశ్రమ భూసేకరణ వివాదం కొలిక్కి వచ్చింది. ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వడానికి కంపెనీ అంగీకరించడంతో రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రైతులతో చర్చలు జరిపారు. పరిశ్రమ వల్ల కలిగే లాభాలను వివరించారు. ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వడానికి ఇండోసోల్ కంపెనీ అంగీకరించడంతో.. భూములు ఇవ్వడానికి రైతులు ముందుకొచ్చారు. ఈ మేరకు కరేడులో భూముల సేకరణకు జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ ఆనంద్ రైతులతో మాట్లాడారు. పరిశ్రమల వల్ల కలిగే లాభాలను రైతులకు కలెక్టర్ వివరించారు. భూ సేకరణకు అందరూ సహకరించాలని కోరారు. ఇండోసోల్ పరిశ్రమకు తమ భూములు ఇస్తే ఉపాధి కోల్పోతామంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూములకు పరిహారం పెంచాలని కోరారు.. అయితే రైతుల రిక్వెస్ట్‌ను ఇండోసోల్ ప్రతినిధులు అంగీకరించారు. వాస్తవానికి నిబంధనల ప్రకారం ఎకరాకు రూ.12.50 లక్షలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి. కానీ ఇండోసోల్ సంస్థ



రూ.20 లక్షలు ఇవ్వడానికి ఒప్పుకుంది. అలాగే ఈ ప్రాంతంలో ఉన్న ఉద్యాన పంటలు, ఆక్వా సాగు భూములకు మాత్రం అదనంగా రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. పరిహారం పెంచడంతో దాదాపుగా 100 ఎకరాల భూమిని ఇవ్వడానికి రైతులు ఒప్పుకున్నారు. పరిహారాన్ని రూ.20 లక్షలకు పెంచడంతో మరో 1,500 ఎకరాల రైతులు కూడా భూములు ఇస్తారని భావిస్తున్నారు.

## రూ.25వేలతో పాటుగా ప్రతి నెలా రూ.2వేలు స్కాలర్‌షిప్..

ఆంధ్రప్రదేశ్: విద్యార్థుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 'విద్యార్థి విజ్ఞాన్ మంథన్' పేరుతో ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నాయి. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తారు. ఈ పరీక్షలు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో జరుగుతాయి. మరింత సమాచారం కోసం వీవీఎం పోర్టల్‌ను సందర్శించి, వెంటనే దరఖాస్తు చేసుకోండి.

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పలు పథకాలను అమలు చేస్తున్నాయి. వీటిలో విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు, రీసెర్చ్‌వైపు ఆసక్తిపెంచే దిశగా.. 'విద్యార్థి విజ్ఞాన్ మంథన్' (వీవీఎం) ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కేంద్రం విజ్ఞాన భారతి, విజ్ఞాన్ ప్రసార్, ఎన్‌సీఈఆర్టీతో కలిసి ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహిస్తుంది. ఈ మేరకు 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న విద్యార్థుల నుంచి దరఖాస్తుల్ని ఆహ్వానించారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ఉంటయి.. ఈ మేరకు ఏపీకి చెందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఏపీలో ఆసక్తి ఉన్న విద్యార్థులు వీవీఎం (విద్యార్థి విజ్ఞాన్ మంథన్) ప్రతిభా పోటీల కోసం.. సెప్టెంబరు 30 వరకు వీవీఎం పోర్టల్‌లో రూ.200 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంగ్లీష్, హిందీ, తెలుగు, ఇతర మీడియంలలో జూనియర్, సీనియర్ విభాగాల్లో ఆన్‌లైన్‌లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. అలాగే ఈ పరీక్ష కోసం చదువుకోవాలనుకునే వారికి ఆగస్టు 16 నుంచి వీవీఎం వెబ్‌సైట్‌లో పుస్తకాలు కూడా అందుబాటులో ఉంటాయి. సెప్టెంబర్ 1న ముందుగానే ఓ మోడల్ ఎగ్జామ్ కూడా నిర్వహిస్తారు. అంతేకాదు జూనియర్ కేటగిరిలో విద్యార్థులకు అక్టోబర్ 28 నుంచి నవంబర్ 2 వరకు పరీక్ష



నిర్వహిస్తారు. సీనియర్ కేటగిరిలో విద్యార్థులకు నవంబరు 19 నుంచి 23 వరకు వారికి పరీక్షలు నిర్వహిస్తారు. అయితే విద్యార్థులకు ఈ షెడ్యూల్‌లో వారికి నచ్చిన తేదీల్లో పరీక్ష రాయొచ్చు. అయితే ఆ తర్వాత 2026 జనవరి 4న రాష్ట్ర స్థాయిలో పోటీలు ఉంటాయి. రాష్ట్ర స్థాయి పోటీలకు 20 మందిని.. జిల్లా స్థాయి పోటీల్లో సబ్జెక్టుకు ముగ్గురు చొప్పున.. స్కూల్ స్థాయి పోటీల్లో 18 మంది చొప్పున సెలక్ట్ చేస్తారు. వీరికి విద్యార్థి విజ్ఞాన్ మంథన్ ఆన్‌లైన్‌లో ప్రశంసాపత్రం అందజేస్తారు. జిల్లాస్థాయి, స్కూల్ స్థాయి వారికి ఆన్‌లైన్‌లో ప్రశంసాపత్రం అందజేస్తారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన 20మందికి ధ్రువపత్రం, జ్ఞాపిక, రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు చొప్పున డబ్బులు ఇస్తారు. ఒకవేళ వీరిలో ఎవరైనా జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిస్తే.. వారికి ఒక్కొక్కరికి రూ.25 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు చొప్పున ఇస్తారు. వీటితో పాటుగా ఏడాది పాటు నెలకు రూ.2 వేలు చొప్పున భాస్కరా స్కాలర్‌షిప్ పేరిట ఆ విద్యార్థికి డబ్బులు కూడా అందజేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హత ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని.. స్కాలర్‌షిప్ పొందే అద్భుత అవకాశం ఉందన్నారు.. వెంటనే ప్రతిభా పోటీలకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# మెడ నల్లగా మారిందా..



చాలా మందికి ముఖం తెల్లగా ఉన్నా మెడ మాత్రం నల్లగా ఉంటుంది. దీనికి చాలానే కారణాలు ఉన్నాయి. మరి ఈ సమస్య తగ్గడానికి కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.

మెడ నల్లగా మారిందా.. వీటిని రాస్తే మెరిసిపోతుంది..సెల్ఫ్ కేర్ అనేది చాలా ముఖ్యం. మన బాడీలోని ప్రతి అవయవసం అందంగా, శుభ్రంగా ఉండాలని కోరుకుంటాం. ముఖం దగ్గర్నుంచి పాదాల వరకూ ప్రతి అవయవం కూడా బ్యూటీఫుల్‌గా మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి.ఈ నేపథ్యంలో అందరూ ముఖ సౌందర్యాన్ని కాపాడుకుంటారు. కానీ, మెడ భాగాన్ని నిర్లక్ష్యం చేస్తారు. దీంతో ముఖం మెరిసినట్లుగా మెడ అందంగా ఉండదు. దీనికి కూడా కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

ఆపిల్ సైడర్ వెనిగర్.. చర్మంలో పీహెచ్ స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు చర్మం నల్లగా మారుతుంది. అలాంటి సమస్యకి ఆపిల్ సైడర్ వెనిగర్ చక్కగా హెల్ప్ చేస్తుంది. ఇది మీ చర్మంలోని మృతకణాలను దూరం చేసి సహజ మెరుపుని అందిస్తుంది.

దీనికోసం మీరు రెండు టేబుల్ స్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకుని నాలుగు టేబుల్ స్పూన్ల నీటిలో వేసి బాగా కలపాలి. తర్వాత ఓ కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడ భాగంలో అప్లై చేయండి. 10 నిమిషాల పాటు అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయాలి. దీంతో సమస్య తగ్గిపోతుంది.

బంగాళాదుంప.. బంగాళదుంపల్లోనూ బ్లీచింగ్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మీ చర్మ రంగుని మెరిపిస్తుంది. మెడపై మచ్చలు, మొటిమలు ఉన్నా దీనిని వాడొచ్చు.

ఏం చేయాలంటే.. ముందుగా బంగాళాదుంప తీసుకుని బాగా కడిగి క్లీన్ చేయాలి. దీనిని చక్కగా తురిమి రసం తీయాలి. ఇప్పుడు కాటన్ బాల్ తీసుకుని అందులో ముంచి మెడకి అప్లై చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి.

# జుట్టు పెరగాలంటే ఈ ఆయిల్స్‌తో మసాజ్...



జుట్టు బలహీనంగా మారితేనే జుట్టు చిట్లిపోతుంది. అదే విధంగా స్కాల్ప్ హెల్దీగా ఉంటేనే జుట్టు పొడుగ్గా, ఆరోగ్యంగా మెరుగ్గా అవుతుంది. అయితే, జుట్టుని కొన్ని ఆయిల్స్‌తో మసాజ్ చేస్తే జుట్టు బలంగా పెరిగి హెల్దీ, షైనీగా ఉంటుంది. అలాంటి కొన్ని ఆయిల్స్ గురించి తెలుసుకుందాం.



ఉసిరి నూనె.. ఈ ఆయిల్ ఆయుర్వేద పరంగా చాలా మంచిది జుట్టుని కండీషనింగ్ చేయడంలో ఈ నూనె పని చేస్తుంది. దీంతో జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుతుంది. గ్రే హెయిర్‌ని దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది.



ఆర్గాన్ ఆయిల్.. ఆర్గాన్ ఆయిల్ ఎక్కువ ధర అయినప్పటికీ జుట్టు పెరుగుదలకి అవసరమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇందులో ఎక్కువగా విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉన్నాయని ఇవి జుట్టు పెరుగుదలకి సహజ కండీషనర్‌గా పనిచేస్తుంది.



బాదం నూనె.. బాదం నూనె కాస్త ధర ఎక్కువే అయినప్పటికీ.. కొబ్బరి నూనె కంటే కాస్త మందంగా ఉంటుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. ఈ ఆయిల్‌లో విటమిన్స్ బి, కె, ఇలు ఉన్నాయి. జుట్టు హెల్త్‌ని కాపాడేందుకు ఈ ఆయిల్ చాలా ముఖ్యం. విటమిన్ ఇ ట్యాబ్లెట్స్ వాడేవారికి జుట్టు స్పీడ్‌గా పెరుగుతుంది. అదే విధంగా ఈ ఆయిల్ వాడినప్పటికీ మంచి బెనిఫిట్స్ ఉంటాయి.

ఆవ నూనె.. స్కాల్ప్ హెల్త్ కోసం ఆవాల నూనె బాగా హెల్ప్ చేస్తుంది. దీని వాసన అంతగా బాగోదు. ఇది చలికాలంలో చాలా బెస్ట్ అని చెప్పొచ్చు. వేడిని ప్రేరేపించి సర్క్యులేషన్ పెంచుతుంది. జుట్టుని బలంగా, ఆరోగ్యంగా మార్చగలదు.



ఆలివ్ ఆయిల్.. ఆలివ్ ఆయిల్‌లో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, ఐరన్, మెగ్నీషియం, జింక్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది స్కాల్ప్‌ని క్లీన్ చేసి హెయిర్‌ని సాఫ్ట్‌గా చేస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుని తగ్గిస్తాయి. వెంట్రుకల్ని మెరిసేలా చేయడంలో ఈ ఆయిల్ బాగా హెల్ప్ చేస్తుంది.

కొబ్బరినూనె.. మొదట్నుంచీ జుట్టుకి అప్లై చేసే ఆయిల్లో కొబ్బరినూనె ముందుంటుంది. కొబ్బరినూనెలో ఫ్యాటీ యాసిడ్ లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టుని హెల్దీగా చేస్తుంది. దెబ్బతిన్న జుట్టుని హెల్దీగా చేస్తుంది.



ఇది మందంగా ఉండకుండా తేలిగ్గా ఉండి స్కాల్ప్‌లోకి తీసుకెళు_ంది. కాబట్టి, హెల్దీగా చేయడంలో ఈ ఆయిల్ బాగా పనిచేస్తుంది.



మసాజ్ చేయడం ఎలా.. జుట్టుకి ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. జుట్టు పెరుగుదలని పెంచుతుంది. దీని వల్ల చుండ్రు తగ్గుతుంది. ఎలా అప్లై చేయాలంటే.. ముందుగా చిక్కులే కుండా దువ్వండి, తలకి నూనె రాయండి, మసాజ్ చేయడం వల్ల జుట్టు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. తర్వాత జుట్టుకి మొత్తం అప్లై చేయండి. టవల్, షవర్ క్యాప్‌తో కవర్ చేసి 2 గంటలు, రాత్రంతా అలానే వదిలేయాలి. మరుసటి రోజు షాంపూ చేయండి.













# మార్నింగ్ తినకూడని ఫుడ్స్..

మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది.

మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.

పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే మంచిది.


జ్యూస్.. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి.

టీ.. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు. ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.



# క్యాబేజి ఇలా తీసుకుంటే బాడీలోని కొలెస్ట్రాల్ కరుగుతుందట..

క్యాబేజీ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిని తినడం వల్ల బరువు తగ్గడం నుంచి అనేక సమస్యలు దూరమవుతున్నాయి. వీటిలోని విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఈ క్యాబేజీని తింటే బరువు తగ్గుతారని చెబుతున్నారు నిపుణులు.





పోషకాలు.. క్యాబేజీ, కాలీ ఫ్లవర్, బ్రకోలీ వంటి కూరగాయల్లో పోషకాలు ఉన్నాయి. వీటిలో..ప్రోటీన్స్, కాల్షియం, ఐరన్, విటమిన్ సి, విటమిన్ ఎ, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచిది.

అధిక బరువు..బరువు ఎక్కువగా ఉన్నవారు.. బరువు తగ్గాలంటే డైట్ చేంజ్ చేయడం వర్కౌట్ వంటివి చేయాలి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం వల్ల బరువు పెరుగుతుంటారు. అయితే, ఇలాంటప్పుడు మనం కొన్ని ఫుడ్స్ తింటే కొలెస్ట్రాల్‌ని కరిగించడం ఈజీ అవుతుంది. అందులో క్యాబేజీ కూడా ఒకటి. చలికాలంలో సాధారణ పనులు చేయడమే చాలా కష్టమైన పని. కానీ, క్యాబేజీ, బ్రకోలీ వంటి తీసుకుంటే బరువు తగ్గుతారు.

ఇమ్యూనిటీ.. మనకి ఎలాంటి హెల్త్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే ఇమ్యూనిటీ బలంగా ఉండాలి. క్యాబేజీ, బ్రకోలీ, పాలకూర, కాలీఫ్లవర్ తీసుకుంటే ఇమ్యూనిటీ బలంగా మారుతుంది.దీని వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి.

కొలెస్ట్రాల్ కరగడం.. క్యాబేజీ, బ్రకోలీ, కాలీ ఫ్లవర్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఈ ఫైబర్ త్వరగా కరిగే ఫైబర్. ఇవి బాడీలోని చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో హెల్ప్ చేస్తుంది. ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. దీని ద్వారా ట్యాక్సిన్స్ కూడా బయటకు పంపడంలో సాయపడుతుంది.



దృష్టి సమస్యలు దూరం.. కంటి చూపుని దూరం చేయడంలో ఆకుకూరలు కీ రోల్ పోషిస్తాయి. బ్రకోలీ, క్యాబేజీలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇవి దృష్టి సమస్యల్ని దూరం చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.




ఎలా తీసుకోవాలి.. క్యాబేజీ, బ్రకోలీని రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. వీటిని జ్యూస్, స్మూతీలా తీసుకోవాలి. దీని వల్ల పొట్టలోని కొవ్వు కరుగుతుంది. రుచిగా ఉండాలంటే నిమ్మరసం, పచ్చి పాలకూర, జీలకర్ర పొడిని కూడా కలపొచ్చు.

# మినీ మీల్ డైట్‌తో సులభంగా బరువు తగ్గొచ్చు..!



ఈ రోజుల్లో ఎక్కువమంది ఎదుర్కొనే సమస్య.. అధిక బరువు. ఆరోగ్యం, అందం.. కారణం ఏదైనా గానీ చాలామంది బరువు తగ్గడానికి ఎంతో ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే, బరువు తగ్గాలని కఠినమైన డైట్‌లు, రుచి లేని ఆహారం తింటూ ఉంటారు. కొంతమంది ఈ ఆహారం తినలేక.. బరువు తగ్గడం అన్న మాటే వదిలేస్తారు. వెయిట్ లాస్ అంటే.. టేస్టీ ఫుడ్‌ను దూరం పెట్టడం కాదు. మినీ మీల్ అనే కాన్సెప్ట్ మీరు టార్గెట్ రీచ్ అవ్వడానికి సహాయపడుతుంది. మీరు రూచికరంగా తింటూనే.. ఎఫెక్టివ్‌గా బరువు తగ్గుతారు. మీనీ మీల్స్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి వండటం కూడా ఈజీ, మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. మీరు బరువు తగ్గడానికి సహాయపడే..









వెజిటబల్ ఉప్మా..

వెజిటబుల్ ఉప్మా క్యాలరీ-కాన్షియస్ మినీ మీల్, ఇది మీ వెయిట్‌లాస్ జర్నీకి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీనిలో కూరగాయలు ఎక్కువగా ఉంటాయి. ఇదీ తీసుకుంటే మన శరీరానికి విటమిన్ ఎ, విటమిన్ సి, బీటా-కెరోటిన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా అందుతాయి. వెజిటబల్ ఉప్మా.. మధ్యాహ్నం పూట మీ ఆకలి బాధలకు గుడ్ బై చెప్తుంది. మీరు ఫిట్‌గా ఉండటానికి అవసరమైన అన్ని పోషకాలూ.. దీనిలో ఉంటాయి. ఇది క్యాలరీలను ఈజీగా బర్న్ చేస్తుంది. మీ శరీరం నుంచి కొవ్వును తొలగిస్తుంది. మీ బ్రేక్‌పాస్ట్‌లో ఇది తీసుకుంటే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఇది వండటం కూడా సులభమే.

టోస్ట్, ఆమ్లెట్.. వెయిట్ లాస్ డిష్‌లో ఎగ్ లేకుండా ఎలా ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. మీ ఆమ్లెట్‌ను హోల్‌గ్రెయిన్ టోస్ట్‌తో జత చేయండి. అంతేకాదు, ఆమ్లెట్‌లో కూరగాయల ముక్కలు ఎక్కువ ఉండేలా చూసుకోండి. గుడ్డు.. ప్రొటీన్ స్టోర్ హౌస్. ప్రొటీన్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు ఆమ్లెట్‌లోని కూరగాయలు.. శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. మీ మినీ మీల్‌లో టోస్ట్, ఆమ్లెట్ చేర్చుకుంటే.. త్వరగా బరువు తగ్గుతారు.

పెసర మొలకలు.. బరువు తగ్గడానికి.. పెసరలు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. రోజు ఓ కప్పు మొలకెత్తిన పెసరలు తినండి. పెసర్లలో ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉంటుంది. రోజూ మీ డైట్ పెసర్లు చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ కరుగుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. పెసర మొలకల్లో.. మల్టీవిటమిన్లు, ఎంజైమ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. పెసర అట్టు అంటే.. ఇష్టం ఉండని వాళ్లు ఎవరుంటారు చెప్పండి. మీరు టేస్టీ.. టేస్టీ పెసర దోశ తింటూనే, ఈజీగా బరువు తగ్గొచ్చు. ప్రొటీన్లతో నిండి ఉన్న పెసర పప్పును ఆహారంలో చేర్చుకోవడం వల్ల జీర్ణ శక్తి మెరుగుపడుతుంది. ఫైబర్‌తో పాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ బి6.. వంటి పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే.. అందం చెక్కు చెదరదు

ప్రకాశవంతమై చర్మంతో.. ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసిపోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందంగా కనిపించడం కోసం.. ఇంట్లో పాటించే చిట్కాలతో పాటు పార్లర్‌లో ఫేషియల్స్, క్లెన్సింగ్, బ్లీచింగ్ వంటి చేయించుకుంటూ ఉంటారు. హెల్తీ ఫుడ్ కూడా తింటూ ఉంటారు. మన సౌందర్యాన్ని పెంపొందించడానికి, చర్మ కాంతిని పెంచడానికి.. కొన్ని సహజ నూనెలు కూడా సహాయపడతాయి. వీటితో ముఖానికి మసాజ్ చేస్తే.. గ్లోయింగ్ స్కిన్ సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.

చందనం నూనె.. చందనం నూనెతో ముఖంపై ఏర్పడిన ముడతలు, గీతలను తొలగించుకోవచ్చు. అలాగే చందనంలో ఉన్న పోషకాలు చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకి కూడా రాసుకోవచ్చు. ఫలితంగా వెంట్రుకలు మృదువుగా మారడంతో పాటు నల్లగా నిగనిగలాడతాయి.



మునగ నూనె.. మునగ నూనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి చర్మం నవయవ్వనంగా, ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి. అలాగే ఇందులోని విటమిన్ 'సి' కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి చర్మం ముడతలు పడకుండా సంరక్షిస్తుంది. దీంతో నవయవ్వనంగా మెరిసిపోవచ్చు. మునగ నూనెలో విటమిన్ సి, ఇ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి చర్మంపై ఉండే మచ్చలు పూర్తిగా తొలగిపోయేలా చేస్తాయి. మీరు మొటిమల మచ్చల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. రోజూ మునగ నూనెతో ముఖానికి మసాజ్ చేస్తే చాలు.

బాదం నూనె.. స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మసాజ్ చేసుకోండి. ఇందులోని పోషకాలు చర్మానికి తేమనందిస్తాయి. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.

అవిసె నూనె.. అవిసె నూనె.. చర్మానికి తేమ అందించి తాజాగా మెరిసిపోయేలా చేస్తుంది. తరచూ ఎండలో తిరిగేవారి చర్మం టాన్ పట్టి నిర్జీవంగా కనిపిస్తుంది. వీరు ఉలవపిండిలో కాస్త అవిసెనూనె కలిపి ఒంటికి పట్టించి నలుగు పెట్టండి. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. టాన్ తగ్గి ఒంటి ఛాయ మెరుగుపడుతుంది. మీకు డార్క్ సర్కిల్స్ ఉంటే.. అవిసె నూనె తీసుకుని కళ్ల చుట్టూ అప్లై చేయండి. సమస్య పరిష్కారం అవుతుంది.



# పాయల్ రాజ్‌పుత్ ఇంట తీవ్ర విషాదం..

హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆమె తండ్రి విమల్‌కుమార్ రాజ్‌పుత్ కన్నుమూశారు. ఆయన వయసు 67 ఏళ్లు. కొంతకాలంగా అన్నవాహిక క్యాన్సర్‌తో బాధపడుతోన్న ఆయన జులై 28న కన్నుమూసినట్లు పాయల్ బుధవారం తన ఇన్‌స్టా అకౌంట్లో పోస్ట్ చేసింది. తన తండ్రి క్యాన్సర్‌తో బాధపడుతున్నారని కొంతకాలం క్రితమే ఆమె వెల్లడించింది. ఆరోగ్యంగా తిరిగొస్తారని అనుకుంటుంటే పరిస్థితి విషమించి లోకాన్ని విడిచి వెళ్లిపోయారని తెలిపింది. తన తండ్రిని కాపాడుకునేందుకు తాను అన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదని పాయల్ ఎమోషనల్ అయింది. 'మిమ్మల్ని దక్కించుకునేందుకు చేసిన పోరాటంలో ఓడిపోయా.. నన్ను క్షమించండి నాన్నా' అంటూ ఆమె రాజుకొచ్చింది. ఈ పోస్ట్ చూసిన సెలబ్రెటీలు, నెటిజన్లు పాయల్ రాజ్‌పుత్‌కి ధైర్యం చెబుతున్నారు. ఈ విషాదం నుంచి త్వరగా కోలుకుని సాధారణ జీవితం గడిపేలా నీకు ఆ దేవుడు ధైర్యం ఇవ్వాలంటూ కామెంట్లు చేస్తున్నారు.

ఢిల్లీకి చెందిన పాయల్ రాజ్‌పుత్ సినిమాల మీద ఆసక్తితో గ్రాడ్యుయేషన్ చదువుతుండగానే ఇండస్ట్రీకి వచ్చింది. 2017లో పంజాబీ మూవీ 'చన్నా మేరేయా'తో అరంగ్రేటం చేయగా... 'వీరే కి వెడ్డింగ్'తో బాలీవుడ్‌లోకి ప్రవేశించింది. అదే ఏడాది 'ఆర్ఎక్స్ 100'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తన అందచందాలో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. రొమాన్స్ సీన్లలో బెరుకు లేకుండా నటించడం, అందాల ప్రదర్శనకు కండిషన్లు పెట్టకపోవడంతో తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ అందుకుంది. శారీరక సుఖం కోసం హీరోని లవ్ పేరుతో వాడుకుని ఆ తర్వాత వేరొకరిని పెళ్లి చేసుకుని వెళ్లిపోయే ఇందు పాత్రలో పాయల్ రాజ్‌పుత్ నటన ప్రేక్షకుల్ని కట్టిపడేసింది.

# 45 నిమిషాలు కీలకం..





విజయ్ దేవరకొండ హీరోగా నటించిన నటించిన పాన్ ఇండియా చిత్రం 'కింగ్డమ్' గురువారం విడుదల కానుంది. స్పై యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాకు మంచి బజ్ క్రియేట్ చేసింది. అడ్వాన్స్ బుకింగ్స్ దుమ్మురేపుతున్నాయి. గ్యాంగ్ స్టర్ నేపథ్యంలో అన్నదమ్ముల సెంటిమెంట్ తో రూపొందిన ఈ చిత్రానికి దర్శకుడు సందీప్ రెడ్డి వంగా పాజిటివ్ రివ్యూ ఇవ్వడంతో అంచనాలు మరింత పెరిగాయి.రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'కింగ్డమ్'. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ పాన్ ఇండియా చిత్రం మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం (జులై 31) ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. దానికి తగ్గట్టుగానే అడ్వాన్స్ బుకింగ్స్ దుమ్మురేపుతున్నాయి. సినిమా పక్కా హిట్ అంటూ ఇప్పుడు ఫస్ట్ రివ్యూ కూడా వచ్చేసింది.

'కింగ్డమ్' అనేది స్పై యాక్షన్ డ్రామా. అన్నదమ్ముల సెంటిమెంట్ తో ఒక గ్యాంగ్ స్టర్ కథను చెప్పబోతున్నారు. 160 నిమిషాలు (2.40 గంటలు) రన్‌టైమ్ తో థియేటర్లలోకి రాబోతోంది. దీనికి సెన్సారు బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్స్ కలబోసి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సెకండాఫ్ లో వయలెన్స్ ఎక్కువగా ఉన్న సన్నివేశాలను సీజీతో కవర్ చేయడంతో పాటుగా ఒక డైలాగ్‌ను మ్యూట్ చేసి, ఓ అసభ్యకర పదాన్ని తొలగించినట్లు తెలుస్తోంది. సెన్సార్ సభ్యుల నుంచి ఈ చిత్రానికి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినట్లుగా సమాచారం. డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సైతం ఈ సినిమాకి పాజిటివ్ రివ్యూ ఇచ్చారు.

రీరికార్డింగ్ లేకుండా చూసినప్పటికీ సినిమా అద్భుతంగా అనిపించిందని చెప్పారు. సినిమాలో కీలక భాగమైన 45 నిమిషాలు చూశానని, పక్కా హిట్ అవుతుందని సందీప్ నమ్మకంగా చెప్పారు. ఫస్ట్ లుక్ పోస్టర్ చూసినప్పుడే టెర్రిఫిక్ గా అనిపించిందన్నారు. మూవీలో విజయ్ మూడు నాలుగు లుక్స్ లో కనిపిస్తారని హింట్ ఇచ్చిన వంగా.. జైలు ఎపిసోడ్ లో లుక్ సూపర్బ్ అని కొనియాడారు. 'కింగ్డమ్' సినిమాలో యాక్షన్ అదిరిపోయిందని, ఎక్కడా ఓవర్ గా అనిపించలేదని సందీప్ రెడ్డి వంగా చెప్పారు. ముందే ఈ సినిమా స్టోరీ తెలుసని, తాను చూసిన గంట సినిమాతో రిజల్ట్ ఏంటనేది గెస్ చేయగలనని అన్నారు. సందీప్ వంగా లాంటి డైరెక్టర్ సినిమా తప్పకుండా హిట్ అవుతుందని చెప్పడంతో, పక్కా బ్లాక్ బస్టర్ అవుతుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. విజయ్ దేవరకొండ ఈ చిత్రంతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇస్తారని నమ్మకంగా చెబుతున్నారు.



# ఇంతకంటే ఏం కావాలి

టాలీవుడ్ హిట్ జోడి విజయ్ దేవరకొండ రష్మిక మందన్నా మళ్లీ కలిసి నటించనున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న 'వీడీ 14' చిత్రంలో రష్మిక కథానాయికగా ఎంపికైందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం రాయలసీమ హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనుందని తెలుస్తోంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. గతంలో 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్'లో విజయవంతమైన జంటగా నిలిచిన విజయ్, రష్మిక కాంబినేషన్ రిపీట్ అవుతుందన్న వార్త ఫ్యాన్స్‌ని ఖుషీ చేస్తోంది.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ , నేషనల్ క్రష్ రష్మిక మందానా కొంతకాలంగా ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. వీళ్లిద్దరు కలిసి వెకేషన్స్‌కి, పార్టీలు, రెస్టారెంట్‌కి కలిసి వెళ్తుంటారు. అలాగే టీ షర్టులు, కూలింగ్ గ్లాసెస్ మార్చుకుంటూ తమ రిలేషన్‌షిప్‌పై హింట్స్ ఇస్తుంటారు. కానీ ఎప్పుడూ తమ ప్రేమ, పెళ్లి గురించి మాత్రం నేరుగా బయటికి చెప్పరు. కెరీర్ పరంగా చెప్పాలంటే పుష్ప 2, యానిమల్, ఛావా, కుబేర చిత్రాలతో రష్మిక రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ప్రస్తుతం ఇండియాలో ఎక్కువ డిమాండ్ ఉన్న నటి రష్మికనే అంటే అనుమానం అక్కర్లేదు. మరోవైపు విజయ్ దేవరకొండ కెరీర్ మాత్రం పడుతూ లేస్తూ కొనసాగుతోంది. 2018లో గీత గోవిందం, టాక్సీవాలా చిత్రాలతో విజయాలు అందుకున్న విజయ్‌కి అప్పటి నుంచి సరైన హిట్ లేదు. డియర్ కామ్రేడ్, వరల్డ్ ఫేమస్ లవర్, లైగర్, ఖుషీ, ఫ్యామిలీ స్టార్ చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదు. ప్రస్తుతం విజయ్ ఆశలన్నీ 'కింగ్‌డమ్' మీదే ఉన్నాయి.

విజయ్ దేవరకొండ, రష్మిక కలిసి గీత గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం మొదలైనట్లు టాక్. అయితే ఆ చిత్రాల తర్వాత వీరిద్దరు కలిసి నటించలేదు. దీనిపై ఫ్యాన్స్ చాలా అసంతృప్తిగా ఉన్నారు. విజయ్‌కి, రష్మికకి చాలాసార్లు రిక్వెస్ట్ చేస్తూనే ఉంటారు. అయితే తాజాగా వారి ఆశలు ఫలించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రేమ పక్షులు తాజాగా ఓ చిత్రంలో కలిసి నటించనున్నారట.

టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో వీరి కాంబినేషన్లో వచ్చిన రొమాంటిక్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'టాక్సీవాలా' మంచి విజయాన్ని అందుకుంది. దీంతో ఈ కాంబో రిపీట్ కాబోతుందన్న వార్తలతో ప్రాజెక్టుపై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుంది. 'కింగ్‌డమ్' రిలీజ్ తర్వాత విజయ్ దేవరకొండ ఈ యూనిట్‌తో జాయిన్ కానున్నాడట. అయితే ఈ మూవీలో హీరోయిన్ ఎవరన్నది సస్పెన్స్‌గా మారింది. అయితే ఇందుకు సంబంధించి వార్త వైరల్ అవుతోంది. ఈ మూవీలో విజయ్ సరసన రష్మిక మందానా నటించనుందట. ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి ఇక పండగనే చెప్పాలి. దీనిపై త్వరగా అప్‌డేట్ ఇవ్వాలని నెటిజన్లు మేకర్స్‌ని డిమాండ్ చేస్తున్నారు



# స్పెషల్ సాంగ్ లీక్..

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ మౌని రాయ్ ఎంపికైందనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్. ఈ విషయాన్ని చిత్ర బృందం సీక్రెట్ గా ఉంచినా, మౌని రాయ్ స్వయంగా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ లీక్ చేసింది. చిరుతో కలిసి డాన్స్ చేయడం గొప్పగా ఉందని ఆమె తెలిపింది. దీంతో ఈ పాటలో చిరు లుక్ కూడా రివీల్ అయింది. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సినిమా కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మల్లిడి వసిష్ఠ దర్శకత్వంలో భారీ స్థాయిలో ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ తెరకెక్కుతోంది. చాలాకాలంగా సెట్స్ మీదున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. చివరి షెడ్యూల్ లో ఓ స్పెషల్ సాంగ్ ను షూట్ చేశారు. మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. కానీ ప్రత్యేక గీతంలో బాస్ పక్కన ఆడిపాడిన అందాల భామ ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. అయితే ఇప్పుడు ఆమె ఎవరనేది రివీల్ అయిపోయింది.

'విశ్వంభర' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ మౌని రాయ్ ని తీసుకున్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఫిలిం సర్కిల్స్ లో ఈ సంగతి అందరికీ తెలుసు కానీ, మేకర్స్ సైడ్ నుంచి అఫిషియల్ అనౌన్స్ మెంట్ రాలేదు. ఇటీవల చిత్ర బృందం సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియో, ఫోటోలలో కూడా ఆమె కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో ఏదైనా ప్రత్యేక సందర్భంలో చిరంజీవి సినిమాలో ప్రత్యేక గీతంలో నటించిన హీరోయిన్ ని అధికారికంగా ప్రకటిస్తారని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పుడు తాజాగా మౌని రాయ్ స్వయంగా ఈ విషయాన్ని లీక్ చేసేసింది.

'విశ్వంభర' చిత్రంలో చిరంజీవితో కలిసి తాను స్పెషల్ సాంగ్ చేసినట్లుగా ఇన్‌స్టాగ్రామ్ లో మౌనీ రాయ్ బుధవారం ఓ పోస్ట్ పెట్టింది. లెజండరీ యాక్టర్ పక్కన డ్యాన్స్ చేశాననే ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, బాస్‌తో కలిసున్న రెండు ఫోటోలని షేర్ చేసింది. అక్కడితో ఆగకుండా షూటింగ్ వీడియో క్లిప్, డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోని కూడా పంచుకుంది. దీనికి చిరుని కూడా ట్యాగ్ చేసింది. దీంతో మేకర్స్ దాచిపెట్టిన అప్డేట్, ఓపెన్ అయిపోయింది. దీంతో పాటుగా ఈ పాటలో చిరు గెటప్, సెటప్ రివీల్ అయింది. మామూలుగా మెగాస్టార్ తన సినిమాలకు సంబంధించిన లీక్స్ ఇస్తున్నారు. చిరు లీక్స్ ని మించిపోయేలా మౌనీ రాయ్ ఫోటోలతో పాటుగా వీడియోని కూడా లీక్ చేసిందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

"గత కొన్ని రోజులుగా చిరంజీవి సార్ పక్కన డ్యాన్స్ చేసినందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఆయనొక లెజెండరీ నటుడు మాత్రమే కాదు, అంతకంటే మంచి మనిషి కూడా. ఈ అద్భుతమైన అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. మీ ఆప్యాయతకు, బెస్ట్ బిర్యానీకి ధన్యవాదాలు. మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాము. గణేష్ ఆచార్య మాస్టర్ తో ఈ నెలలో మరోసారి కలిసి పనిచేయడం, రెండు పాటలలో ఆయన్నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవడం ఎంతో అదృష్టం. రిహార్సల్స్‌లో నా డ్యాన్స్ రొటీన్‌ను ఆయనకు చూపించడానికి నేను ఎప్పుడూ భయపడడుతుంటాను. త్వరలో కలుద్దాం. విశ్వంభర పాటను మీ అందరికీ చూపించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని మౌనీ రాయ్ పోస్టులో పేర్కొన్నారు. ఆమె షేర్ చేసిన ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అయ్యాయి. అయితే కాస్త ఆలస్యంగా ఈ విషయం గ్రహించిన ఈ బ్యూటీ.. ఆ పోస్ట్ ని డిలీట్ చేసింది. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

'విశ్వంభర' సినిమాలో చిరంజీవి సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆషికా రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తుండగా.. సురభి, ఇషా చావ్లా, సౌరవ్ లోకేష్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం సమకూర్చారు. స్పెషల్ సాంగ్ కి మాత్రం భీమ్స్ సిసిరోలియో ట్యూన్స్ కంపోజ్ చేశారు. ఛోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ నిర్వహించారు. ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా చేశారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో విక్రమ్, వంశీ, ప్రమోద్ భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు.



# నా చెంప కందిపోయింది..

తెలుగులో నటించిన 'చంద్రలేఖ' సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఆసక్తికర సంఘటనను ఇషా కొప్పికర్ తాజా ఇంటర్వ్యూలో గుర్తుచేసుకుంది. నాగార్జున తనను కొట్టే సీన్‌లో మొదట మెల్లగా కొట్టగా సీన్ సరిగ్గా రాకపోవడంతో గట్టిగా కొట్టాలని చెప్పిందట. దీంతో నాగార్జున ఆమె చెంపపై ఏకంగా 14-15 సార్లు గట్టిగా కొట్టారట. సీన్ బాగానే వచ్చినా షూటింగ్ తర్వాత ఆమె ముఖం మొత్తం కందిపోయిందట. చెంపపై వాతలు పడటంతో నాగార్జున క్షమాపణలు చెప్పారని ఇషా కొప్పికర్ తెలిపింది.

అక్కినేని నాగేశ్వరరావు నటన వారసుడిగా 'విక్రమ్' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన అక్కినేని నాగార్జున అగ్రహీరోగా ఎదిగారు. తండ్రికి తగ్గ వారసుడని ప్రశంసలు అందుకుంటూ ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించారు. అందరి హీరోల్లాగే ఆయన కెరీర్లోనూ హిట్లు, ఫ్లాపులున్నా ప్రేక్షకులని అలరించడమే తన మొదటి ప్రాధాన్యతగా భావిస్తారు నాగార్జున. స్క్రిప్ట్ విషయంలో వేలు పెట్టకుండా దర్శకుడు ఏది చెబితే అది చేసుకుని వెళ్లిపోవడమే ఆయన నైజం. ఇక హీరోయిన్లతో ఆయన రిలేషన్ గురించి ఎన్నో ప్రచారాలు జరిగినా పట్టించుకోకుండా తన సినీ కెరీర్‌ని, ఫ్యామిలీని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళ్లిపోతున్నారు.

హీరోగా వరుస ఫ్లాపులు రావడంతో రూటు మార్చి క్యారెక్టర్ ఆర్టిస్టు అవతారమెత్తారు. ఇటీవల వచ్చిన 'కుబేర'లో ఆయన పోషించిన పాత్ర మంచి పేరు తీసుకొచ్చింది. రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబోలో వస్తోన్న 'కూలీ'లలోనూ కీలకపాత్ర పోషిస్తున్నారు. తాజాగా నాగార్జునపై ఓ బాలీవుడ్ హీరోయిన్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇంతకీ మేటర్ ఏంటంటే.. ఓ సినిమా షూటింగ్ సమయంలో నాగార్జున ఆమెను 14 సార్లు చెంపపై కొట్టారట.

నాగార్జున, కృష్ణవంశీ కాంబినేషన్లో వచ్చిన 'చంద్రలేఖ' మూవీ చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఆ సినిమా ఫ్లాప్ అయినా అందులోని పాటలు ఇప్పటికీ అలరిస్తుంటాయి. బాలీవుడ్ హీరో సంజయ్ దత్ కూడా చిన్న పాత్రలో కనిపిస్తారు. రమ్యకృష్ణ, ఇషా కొప్పికర్ హీరోయిన్లుగా నటించారు. అందులో నాగార్జున ప్రియురాలిగా, అక్క కోసం త్యాగం చేసే చెల్లిగా ఇషా నటనతో మెప్పించింది. అయితే ఇందులో క్లైమాక్స్ సీన్‌లో ఇషా కొప్పికర్‌ని నాగార్జున చెంప దెబ్బ కొట్టే సీన్ ఉంటుంది. ఆ సీన్ కోసం చాలా టేకులు తీసుకున్న నాగార్జున ఆమె చెంప మీద ఏకంగా 14 సార్లు కొట్టారట. ఈ విషయాన్ని తాజా ఇంటర్వ్యూలో ఆమె గుర్తుచేసుకుంది.

"చంద్రలేఖ' తెలుగులో నా రెండో సినిమా. అందులో నాగార్జున నన్ను కోపంతో కొట్టే సీన్ ఉటుంది. మొదట ఆయన నన్ను మెల్లగా కొట్టగా సీన్ పండలేదని డైరెక్టర్ చెప్పారు. దీంతో పర్లేదు గట్టిగానే కొట్టండి అని నేను ఆయనతో చెప్పాను.

ఆ సీన్‌కి ఆయన టేకులు ఎక్కువ తీసుకోవడంతో నా చెంప పగిలిపోయింది. ఏకంగా 14-15 సార్లు ఆయన నన్ను కొట్టారు. ఆఖరికి డైరెక్టర్ టేక్ ఓకే అని చెప్పడం నేను హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నాను. సీన్ పూర్తయ్యక చూసుకుంటే నా చెంపపై వాతలు పడి ఎర్రగా కందిపోయింది. నా పరిస్థితి చూసి నాగార్జున సారీ చెప్పారు. పర్లేదు షూటింగ్ టైమ్‌లో ఇలాంటివన్నీ కామనే కదా అని నేను ఆయనతో అన్నాను' అని ఆనాటి సంగతులని గుర్తుచేసుకుంది ఇషా కొప్పికర్.

తెలుగులో ' వైఫ్ ఆఫ్ వి. వరప్రసాద్' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఇషా కొప్పికర్.. రెండో సినిమాకే నాగార్జునతో ఛాన్స్ కొట్టేసింది.

అయితే ఆ రెండు సినిమాలు ఫ్లాప్ కావడంతో తెలుగులో అవకాశాలు రాలేదు. అయినప్పటికీ హిందీ, తమిళ భాషల్లో అనేక సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. మళ్లీ చానాళ్లకు 2017లో నిఖిల్, రీతూవర్మ జంటగా వచ్చిన 'కేశవ'లో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించింది. సుమారు 80కి పైగా సినిమాలు చేసిన ఇషా.. వెబ్ సిరీస్‌ల్లోనూ నటిస్తూ సందడి చేస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,